http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 21 ఫిబ్రవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా..

## ప్రమాణం

- రేఖా గుప్తాతో ప్రమాణం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా
- ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా హిందీలో ప్రమాణం చేసిన రేఖ గుప్తా..
- ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహ బీజేపీ, ఎన్డీఏ కూటమికి చెందిన ముఖ్యనేతలు హాజరు

# దరఖాస్తులు దండిగా..

వారం రోజుల్లో సుమారు 2 లక్షలకుపైగా అర్జీలు

సర్కిల్ కార్యాయాల్లో ప్రతుల సమర్పణ

కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ



హైదరాబాద్

నగరంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు నమోదు చేసి వాటి ప్రతులను సివిల్ సప్లయ్ సర్కిల్ కార్యాలయంలో సమర్పిస్తున్నారు. వారం రోజుల వ్యవధిలోనే సుమారు రెండు లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో హైదరాబాద్ పౌరసరఫరాల పరిధిలోని తొమ్మిది సర్కిళ్లలో మంగళవారం నాటికి 92,892, శివారులోని రంగారెడ్డి జిల్లా, మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా పరిధిలో మరో 1.1 లక్షల వరకు దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. అధికారికంగా గత నాలుగేళ్లుగా కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణ లేకుండా పోయింది. తాజాగా దరఖాస్తుల స్వీకరణకు అదేశాలు జారీ కావడంతో రేషన్ కార్డులు లేని నిరుపేదలు మీ సేవ కేంద్రాలకు క్యూ కడుతున్నారు.

కార్డుల సంఖ్యలో పెరిగిపోవడంతో..

పదేళ్ల క్రితం పౌరసరఫరాల శాఖ సంస్కరణలో భాగంగా కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కోసం - మిగతా3లో



## ఎస్సీ వర్గీకరణలో సీఎం రేవంత్ పాత్ర ఏమీ లేదు

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.
- వర్గీకరణ విషయంలో ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు
- సుప్రీం కోర్టు తీర్పు వల్ల వర్గీకరణకు బాటలు పడ్డాయి.
- ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ఉండాలి
- ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మరో మోసం చేశారు

హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదని విమర్శించారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. కల్వకుంట్ల కవిత నివాసంలో గురువారం దళిత బంధు సాధన సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ' ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదు. వర్గీకరణ విషయంలో ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. సుప్రీం కోర్టు తీర్పు వల్ల వర్గీకరణకు బాటలు పడ్డాయి. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికను - మిగతా3లో



లోక్‌పాల్ జారీ చేసిన

## ఉత్తర్వులపై స్టే

- లోక్‌పాల్ ఆదేశాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు
- న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యంపై ఆందోళన కలిగించే అంశం
- లోక్‌పాల్ రిజిస్ట్రార్, హైకోర్టు న్యాయమూర్తిపై ఫిర్యాదు చేసిన వ్యక్తికి సైతం నోటీసులు
- కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు..!



# కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

- నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎన్నికల ప్రచారానికి సంబంధించి మూడు పోలీస్ స్టేషన్‌లలో రేవంత్ రెడ్డిపై కేసులు
- ఈ కేసుల విచారణ నిమిత్తం కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేశారన్న న్యాయవాది

హైదరాబాద్

నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల వేళ.. ప్రచారంలో భాగంగా ఆయన చేసిన ప్రసంగంపై నాటి బీఆర్ఎస్ పార్టీ నేతలు.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి, హైదరాబాద్‌లోని బేగం బజార్, తిరుమలగిరి, పెద్దవూర, కమలపూర్‌తోపాటు నల్గొండలో మొత్తం తొమ్మిది కేసులు రేవంత్ రెడ్డిపై నమోదయ్యాయి. ఈ కేసుల్లో సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. అలాగే బీజేపీ రిజర్వేషన్లు తొలగిస్తుందంటూ.. గత ఎన్నికల్లో వీడియో సైతం విడుదల చేసిన వ్యవహారంలో ఆయనపై కేసు నమోదు అయింది. ఆ సమయంలో పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి ఉన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. ఈ రోజు కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు - మిగతా3లో

జగన్‌తో స్నేహంగా ఉంటూ

# జలదోపిడీకి సహకరించారు



- కాళేశ్వరంతో నీళ్లు రాలేదు కానీ.. వాళ్ల జేబులు మాత్రం నిండాయి
- కాళేశ్వరం కూలిపోయింది.. పాలమూరు కింద ఒక్క ఎకరం ఆయకట్టు రాలేదు
- సాగునీటి ప్రాజెక్టుల విషయంలో పూర్తిగా వైఫల్యం చెందారు
- ఆరోజు జగన్‌తో కేసీఆర్ స్నేహంగా మెలిగారు!: ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కృష్ణా జలాల్లో తెలంగాణకు 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పారని ఆగ్రహం
- జగన్ హయాంలో పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచినా కేసీఆర్ మౌనంగా ఉన్నారని విమర్శ

హైదరాబాద్

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌తో స్నేహంగా ఉంటూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన జల దోపిడీకి సహకరించారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆనాడు ఏపీ ప్రభుత్వం చేసిన జల దోపిడీకి కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని అన్నారు. కాళేశ్వరంపై రూ.లక్షల కోట్లు ఖర్చు చేసే మేడిగడ్డ కూలిపోయింది.. ప్రాజెక్టు వల్ల నీళ్లు రాలేదు కానీ.. వాళ్ల జేబులు నిండాయంటూ బీఆర్ఎస్ నేతలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన జలసౌధలో మాట్లాడుతూ.. కాళేశ్వరం కూలిపోయింది.. పాలమూరు కింద ఒక్క ఎకరం ఆయకట్టు రాలేదని విమర్శలు గుప్పించారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో పూర్తిగా వైఫల్యం - మిగతా3లో



రైతులకు ఇచ్చిన

## హామీలు ఏవి

- యూపీ బడ్జెట్‌పై అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు
- ఇది 2024-2025 సంవత్సరపు బడ్జెట్ కంటే 9.8 శాతం ఎక్కువ కావడం విశేషం
- యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి సంబంధించి అనేక హామీలు ఇచ్చినప్పటికీ, అవన్నీ నెరవేరలేదు

మూడు స్థానాల్లో

# బీజేపీదే గెలుపు



'మాకు అన్ని వర్గాల మద్దతు ఉంది'

కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఉపాధ్యాయులు అండగా ఉన్నారు

కాంగ్రెస్ బీఆర్ఎస్ లు నాటకాలు ఆడుతున్నాయి

# ఢిల్లీ సీఎంగా రేఖ గుప్తా.. ప్రమాణం




**న్యూఢిల్లీ :** ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. రేఖా గుప్తాతో లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణం చేయించారు. ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా.. హిందీలో ప్రమాణం చేశారు. సీఎంతోపాటు.. ఆరుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, మంజీందర్ సింగ్ సిర్సా, రవీంద్ర ఇంద్రరాజ్, కపిల్ మిశ్రా, ఆశిష్ సూద్, పంకజ్ సింగ్ కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితో లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణం చేయించారు రామ్‌లీలా మైదానంలో ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా జరిగింది.. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ, ఎన్డీఏ కూటమికి చెందిన ముఖ్యనేతలు హాజరయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తోపాటు.. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, పలువురు డిప్యూటీ సీఎంల హాజరయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో.. ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.. పవన్ కల్యాణ్, చంద్రబాబుతో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు.. సీఎం రేఖా గుప్తా బిజెపి నుంచి ఢిల్లీకి నాల్గో ముఖ్యమంత్రిగా, కేంద్ర పాలిత ప్రాంతానికి నాల్గో మహిళా ముఖ్యమంత్రి. ఆమె కంటే ముందు బ్రహ్మ ప్రకాష్ యాదవ్, గుర్ముఖ్ నిహాల్ సింగ్, మదన్ లాల్ ఖురానా, సాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్, అరవింద్ కేజ్రీవాల్, అతిషి ఢిల్లీకి ముఖ్యమంత్రులుగా పని చేశారు. ప్రకాష్ యాదవ్, నిహాల్ సింగ్, షీలా దీక్షిత్ కాంగ్రెస్ నుంచి సీఎంలు అయితే కేజ్రీవాల్, అతిషి ఆప్ నుంచి ముఖ్యమంత్రులు అయ్యారు. మదన్ లాల్ ఖురానా, సాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్ బిజెపి నుంచి సీఎం సీటులో కూర్చొన్నారు. ఇందులో ఒక్క షీలా దీక్షిత్ మాత్రమే మూడు పర్యాయాలు పదవీ కాలంం పూర్తి చేసుకున్నారు. తర్వాత కేజ్రీవాల్ ఒకరు మాత్రమే ఐదేళ్లు పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. మిగతా వాళ్లు ఎవరూ ఐదేళ్ల కాలం పదవిలో ఉండలేకపోయారు. రేఖ గుప్తా తర్వాత ఇతర క్యాబినెట్ సభ్యులతో ఒఉ వినయ్ కుమార్ సక్సేనా పదవీ ప్రమాణం చేయించారు. రేఖ గుప్తా తర్వాత పర్వేష్ వర్మ ఢిల్లీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిగా ఆశిష్ సూద్ ప్రమాణ స్వీకారం చేశారు. మంజీందర్ సింగ్ సిర్సా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రవీందర్ సింగ్ ఇంద్రాజ్ కూడా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత కపిల్ మిశ్రా, పంకజ్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వారందరి పేర్లను ఈ ఉదయం ప్రకటించారు. ప్రమాణ స్వీకారం తర్వాత, ప్రతి ఒక్కరి మంత్రిత్వ శాఖలు నిర్ణయిస్తారు. బిజెపి తన మంత్రివర్గంలో జాట్‌లు, పంజాబీలు, పూర్వాంచల్ నాయకులను తీసుకునేలా జాగ్రత్తలు తీసుకుంది.

షాలిమార్ బాగ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తా గతంలో మున్సిపల్ కౌన్సిలర్‌గా ఉన్నారు. హర్యానాలోని జింద్ జిల్లాలో జన్మించిన ఈమె రెండేళ్ల వయసులోనే కుటుంబంతో కలిసి ఢిల్లీలో స్థిరపడ్డారు. తండ్రి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగి. 1993లో దౌలత్ రామ్ కళాశాలలో చదువుతూ ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులయ్యారు. ంఃఎఖలో చేరారు. అలా వివిధ పదవుల్లో పని చేశారు. ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం (ఆజూజ)కి 1995 నుంచి 1996 వరకు జనరల్ సెక్రటరీగా పని చేశారు. 1996 నుంచి 1997 వరకు అధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. 2002లో బిజెపిలో చేరి త్వరగా ఎదిగి భారతీయ జనతా యువ మోర్చా ఢిల్లీ యూనిట్ కార్యదర్శి అయ్యారు. 2005 వరకు ఆ సంస్థ జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. ఆమె ఢిల్లీ బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, బిజెపి మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మహిళా మోర్చా జాతీయ ఇన్‌ఛార్జ్‌తో సహా వివిధ పదవులు చేపట్టారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా కూడా ఉన్నారు. 2015లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఆప్ అభ్యర్థి బందన కుమారి చేతిలో ఓడిపోయారు. 2020లో ఆమె మళ్లీ పోటీ చేసినా అదే ఫలితం వచ్చింది. 2022లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ వార్డు నుంచి విజయం సాధించారు. తరువాత మేయర్ ఎన్నికకు నామినేట్ అయ్యారు. ఆప్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ చేతిలో ఓడిపోయారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీటు వచ్చింది. మరోసారి బందన కుమారిపై పోటీ చేశారు. 29,595 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆమెకు ఇద్దరు పిల్లల. కుమార్తె ఆస్ట్రేలియాలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేస్తున్నారు. కుమారుడు తమిళనాడులోని వెల్లూరులో ఇంజనీరింగ్ డిగ్రీ చదువుతున్నాడు. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలుంటే ఏకంగా 48 చోట్ల ఃఏఖ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గద్దపై ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఓటర్లకు ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అద్భుతమైన విజయం తర్వాత ఢిల్లీ అఓగా ఎవరికి ఛాన్స్ ఇస్తారనే దానిపై చాలా చర్చలే జరిగాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వస్తే నిన్న రాత్రి వరకూ అఓ ఎవరనే సస్పెన్స్ కొనసాగింది. చివరికి తొలిసారి ఓంంగా గెలిచినా రేఖా గుప్తా వైపే ఃఏఖ అధిష్టానం మొగ్గుచూపింది.

# లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై స్టే



**న్యూ ఢిల్లీ :** హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం ఉందని పేర్కొంటూ లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. లోక్‌పాల్ ఇచ్చిన ఆదేశాలపై ఈ సందర్భంగా సుప్రీంకోర్టు అసంతృప్తిని, ఆందోళనను వ్యక్తం చేసింది. ఇది చాలా ఆందోళనకరమైన విషయమని పేర్కొంది. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యంపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అదే సమయంలో లోక్‌పాల్ రిజిస్ట్రార్, హైకోర్టు న్యాయమూర్తిపై ఫిర్యాదు చేసిన వ్యక్తికి సైతం నోటీసులు ఇచ్చింది. వాస్తవానికి, హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తిపై వచ్చిన ఫిర్యాదును లోక్‌పాల్ విచారించింది. లోకాయుక్త చట్టం 2013 ప్రకారం హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం ఉందంటూ జనవరి 27న ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టింది. లోక్‌పాల్ ఉత్తర్వులపై స్టే ఇచ్చిన కోర్టు.. సదరు హైకోర్టు న్యాయమూర్తి పేరును బహిర్గతం చేయొద్దని, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ అభయ్ ఓకా ధర్మాసనం ఆదేశించింది. న్యాయమూర్తి పేరును గోప్యంగా ఉంచాలని ఫిర్యాదుదారుడికి స్పష్టం చేసింది. కేసు విచారణను మార్చి 18 వరకు వాయిదా వేసింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణకు హాజరయ్యారు. హైకోర్టు న్యాయమూర్తులు లోక్‌పాల్, లోకాయుక్త చట్టం 2013 పరిధిలోకి ఎప్పటికీ రారని స్పష్టం చేశారు. జనవరి 27న, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్ నేతృత్వంలోని లోక్‌పాల్ తన ఉత్తర్వులో లోక్‌పాల్ చట్టం ప్రకారం.. హైకోర్టు న్యాయమూర్తులు కూడా లోక్‌పాల్ పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. ఓ ఫిర్యాదుపై విచారణ సందర్భంగా ఆదేశాల్లో పేర్కొన్నారు. ఒక ప్రైవేట్ కంపెనీకి సంబంధించిన కేసులో సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తి అదనపు జిల్లా న్యాయమూర్తి, మరొక హైకోర్టు న్యాయమూర్తిని ప్రభావితం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. లోక్‌పాల్ ఆదేశాలను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ జరుపుతున్నది. లోక్‌పాల్ వివరణ సైతం కోరింది.

# భారత్‌లో మరెవర్నో గెలిపించేందుకే ఆ నిధులు

**భారత్‌లో ఓటింగ్ శాతం కోసం మనమెందుకు ఖర్చు చేయాలి?**

**బైడెన్ ప్రభుత్వంపై ట్రంప్ ఆరోపణలు**

**వాషింటోన్ :** భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి అమెరికా ప్రభుత్వం అందజేసే 21 మిలియన్ డాలర్లను ఇక నుంచి నిలిపివేస్తున్నట్టు ట్రంప్ యంత్రాంగంలో కీలక పాత్ర పోషిస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నిధులు నిలిపివేతపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరోసారి స్పందించారు. ఈ మేరకు గత బైడెన్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. భారత్‌లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఉద్దేశించిన 21 మిలియన్ డాలర్ల నిధులతో అక్కడున్న 'మరెవరి' గెలుపు కోసమో బైడెన్ పనిచేశారని ఆయన ఆరోపించారు. బుధవారం రాత్రి మియామిలో నిర్వహించిన ఎఫ్ఐఐ ప్రియారిటీ సదస్సులో ట్రంప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిధుల అంశాన్ని ప్రస్తావించారు. భారత్‌లో ఓటింగ్ శాతం కోసం మనమెందుకు 21 మిలియన్ డాలర్లను ఖర్చు చేయాలి? అని ప్రశ్నించారు. ఆ దేశం (భారత్‌ను ఉద్దేశించి)లో మరెవర్నో గెలిపించేందుకు వారు (బైడెన్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) ప్రయత్నించినట్లు అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. ఈ



విషయాన్ని భారత ప్రభుత్వానికి తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. అదే కీలక ముందడుగు అవుతుందని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, నిధుల నిలిపివేత అంశంపై అంతకుముందు ఫ్లోరిడాలోని తన నివాసమైన మార్ ఎ లాగోలో ట్రంప్ మీడియాతో మాట్లాడారు. భారత్ వద్ద చాలా డబ్బులు ఉన్నాయని.. అలాంటప్పుడు ఇండియాకు 21 మిలియన్ డాలర్ల సాయం ఎందుకు చేయాలంటూ ప్రశ్నించారు. తనకు భారత ప్రజలు, ప్రధాని పట్ల ఎంతో గౌరవం ఉందని చెప్పారు. 'భారత్‌కు 21 మిలియన్ డాలర్లు ఎందుకు ఇవ్వాలి..? వారివద్ద చాలా డబ్బు ఉంది. ప్రపంచంలోనే అత్యధికంగా పన్ను విధించే దేశాల్లో భారత్ ఒకటి. వారు విధించే సుంకాలు కూడా చాలా ఎక్కువ. సుంకాల విషయంలో అమెరికా ఎన్నడూ భారత్‌ను చేరుకోలేదు. కానీ, వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు మాత్రం మనం 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా..? మరి మన దేశంలో ఓటర్ల పరిస్థితి ఏంటి..?' అంటూ ట్రంప్ ప్రశ్నించారు.

## ఏడాదికి రెండు సార్లు సీబీఎస్ఈ పరీక్షలు

**న్యూఢిల్లీ :** విద్యార్థులకు సెంట్రల్ బోర్ట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై ఏడాదికి రెండు సార్లు బోర్డు పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించనుంది. అన్నీ కుదిరితే 2026 నుంచే ఈ విధానం కార్యరూపం దాల్చనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షతన స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీ, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్) ఉన్నతాధికారులతో మంగళవారం సమావేశం జరిగింది. దీనికి సంబంధించిన ముసాయిదాను ఏర్పాటుచేయగా.. వచ్చే సోమవారం నుంచి దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇది అమలులోకి వస్తే విద్యార్థులకు పరీక్షల స్ట్రెస్ ఇక ఉండదనే చెప్పాలి. అంతేకాదు వారి స్కోర్ మరింత పెంచుకోవడానికి కూడా అవకాశం ఉంటుంది. అంతేకాకుండా 2026-27 విద్యా సంవత్సరం నుంచి గ్లోబల్ కరిక్యులమ్ కూడా అందుబాటులోకి తీసుకురావలని సీబీఎస్సీ బోర్డు యోచిస్తుంది. అంటే ప్రపంచవ్యాప్తంగా అన్ని సీబీఎస్సీ అనుబంధ స్కూళ్లలో ఒకే విధమైన సిలబస్ ఉంటుందన్నమాట. ఏడాదికి రెండుసార్లు నిర్వహించే బోర్డు పరీక్షల్లో.. విద్యార్థులు ఏ పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధిస్తే, వాటినే పరిగణనలోకి తీసుకొంటారు. ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించినా.. విద్యార్థులు రెండుసార్లూ పరీక్షలకు హాజరవ్వడం తప్పనిసరికాదు. జేఈఈ మాదిరిగా 10, 12 తరగతుల విద్యార్థులు కూడా బోర్డు పరీక్షలకు రెండుసార్లు హాజరవ్వొచ్చు. ఇది పూర్తిగా విద్యార్థుల ఛాయిస్. అలాగే ఇలా ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షల నిర్వహించడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. సీబీఎస్ఈ పది, పన్నెండో తరగతి పరీక్షలను ప్రస్తుతం ఫిబ్రవరి-మార్చిలో నిర్వహించి మేలో ఫలితాలు వెల్లడిస్తున్నారు. ఫెయిలైన విద్యార్థులకు జూలైలో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లోనే ఏదైనా ఒక సబ్జెక్ట్‌లో తమ మార్కులను మెరుగుపర్చుకోవడానికి పాసైన విద్యార్థులకూ అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ విధానం అమలులో ఉంది. అయితే తాజా విధానం అమల్లోకి వస్తే రెండు బోర్డు పరీక్షల మధ్య నిర్ణీత కాల వ్యవధి ఉంటుంది. అండర్ గ్రాడ్యుయేషన్ (యూజీ) ప్రవేశాలపై దీని ప్రభావం ఏ మాత్రం పడకుండా నూతన విద్యా క్యాలెండర్‌ను రూపొందించే అవకాశం ఉంది. దీంతో విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవడానికి తగిన సమయం లభిస్తుంది. ఏడాదికి 2 సార్లు బోర్డు పరీక్షలు నిర్వహించే విధానం 2026 నుంచి అమలు చేసేందుకు కేంద్రం ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది.

## రైతులకు ఇచ్చిన హామీలు ఏవి



ఉత్తర్‌ప్రదేశ్ యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం 2025-2026 ఆర్థిక సంవత్సరానికి రూ. 8 లక్షల 8 వేల 736 కోట్ల 6 లక్షల బడ్జెట్‌ను ఈరోజు సమర్పించింది. ఇది 2024-2025 సంవత్సరపు బడ్జెట్ కంటే 9.8 శాతం ఎక్కువ కావడం విశేషం. అయితే ఈ బడ్జెట్‌పై ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి సంబంధించి అనేక హామీలు ఇచ్చినప్పటికీ, అవన్నీ నెరవేరలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు పెరిగిపోతున్నాయి తప్ప, రైతుల సమస్యలు మాత్రం అలాగే ఉంటున్నాయని అఖిలేష్ విమర్శించారు.

**ఈ హామీలు ఏవి..**

ఈ క్రమంలో రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీల గురించి ప్రస్తావించారు అఖిలేష్ యాదవ్. బీజేపీ తన మ్యానిఫెస్టోలో రాబోయే ఐదు సంవత్సరాల్లో రైతులకు నీటిపారుదల కోసం ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చింది. కానీ ఈ హామీ నెరవేర్చలేదని అఖిలేష్ యాదవ్ అన్నారు. మరోవైపు సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవసాయ మౌలిక సదుపాయాల మిషన్ కోసం రూ. 25 వేల కోట్లను కేటాయించడం. ఈ నిధుల ద్వారా రైతుల మౌలిక సదుపాయాలు మెరుగుపడే అవకాశం ఉన్నప్పటికీ, ఈ హామీ కూడా పూర్తిగా అమలు కాలేదని అఖిలేష్ అన్నారు.

**కనీస మద్దతు ధర**

అంతేకాదు రైతుల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వం టమోటాలు, బంగాళాదుంపలు, ఇతర కూరగాయలకు కనీస మద్దతు ధర (%మీఎూ%) ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ పథకానికి వేల కోట్ల నిధులను కేటాయించామని బీజేపీ ప్రకటించింది. కానీ ఈ పథకం ఇంకా అమల్లోకి రాలేదని అఖిలేష్ గుర్తు చేశారు. అంతేకాదు గత కొన్ని సంవత్సరాలుగా రైతుల సంక్షేమానికి సంబంధించి తీసుకున్న చర్యలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయాయని ఆరోపించారు.

**జనాభా పరంగా టాప్..**

ఈ క్రమంలో రైతుల సంక్షేమం గురించి మాట్లాడిన బీజేపీ, వారు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు అఖిలేష్. జనాభా పరంగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం యూపీ. విస్తీర్ణం పరంగా నాల్గో స్థానంలో ఉంది. కానీ తలసరి ఆదాయం పరంగా మాత్రం యూపీ టాప్ 10లో లేదని విమర్శలు చేస్తున్నారు. జనాభా పరంగా దేశంలో చివరి స్థానంలో ఉన్న సిక్కిం, తలసరి వార్షిక ఆదాయం పరంగా మొదటి స్థానంలో ఉందని నివేదికలు చెబుతుండటం విశేషం.

## డిల్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా ..



**న్యూఢిల్లీ :** పదేళ్ల క్రితం ఈ బీజేపీ నేతను.. అసెంబ్లీ నుంచి లాక్కెళ్లి.. ఎత్తుకెళ్లి.. మార్షల్ ఆయన్ను బయటపడేశారు. 2015, నవంబర్ 30న ఈ ఘటన చోటుచేసుకున్నది. ఆమ్ ఆద్మీ పార్టీ నేత అల్కా లంబాపై బీజేపీ నేత ఓపీ శర్మ ఓ కామెంట్ చేశారు. దాన్ని నిరసిస్తూ అసెంబ్లీలో రగడ జరిగింది. ఆ సమయంలో విజేందర్ గుప్తా .. సభలో ఆప్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెల్ల కుర్తా వేసుకుని ఆందోళన చేస్తున్న విజేందర్ గుప్తాను.. అసెంబ్లీ నుంచి మార్షల్ ఎత్తుకెళ్లారు. ఫర్నీచర్‌ను పట్టుకుని ఉన్నా.. ఆయన్ను అరడజను మంది గుంజుకెళ్లారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర సీఎంగా ఇవాళ రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ ప్రభుత్వానికి ఇప్పుడు విజేందర్ గుప్తా స్పీకర్‌గా వ్యవహరించనున్నారు. రోహిణి నియోజకవర్గం నుంచి ఆయన గెలుపొందారు. 2015 నుంచి ఆయన అదే స్థానంలో ఉన్నారు. పార్టీ తనకు స్పీకర్ బాధ్యతను అప్పగించినందుకు థ్యాంక్స్ చెప్పారు. తన బాధ్యతలను నిర్వర్తించనున్నట్లు వెల్లడించారు. సభలో అర్థవంతమైన, ఆరోగ్యకరమైన చర్చలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆమ్ ఆద్మీకి చెందిన 14 కాగ్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్నాయని, ఆ ప్రభుత్వం చేసిన అక్రమాలను వెలికి తీయనున్నట్లు ఇటీవల విజేందర్ గుప్తా పేర్కొన్నారు. తప్పుడు వాగ్దానాలతో ఢిల్లీ ప్రజల్ని ఆమ్ ఆద్మీ పార్టీ ఎలా మోసం చేసిందో బహిర్గతం చేయనున్నట్లు ఆయన చెప్పారు. వాస్తవానికి విజేందర్ గుప్తా.. సీఎం పోస్టుకు షార్ట్‌లిస్టులో ఉన్నట్లు ఆరంభంలో ఊహాగానాలు వినిపించాయి. కానీ సీఎం పోస్టు రేఖా గుప్తాను వరించింది.

# జగన్‌తో స్నేహంగా ఉంటూ జలదోపిడీకి సహకరించారు

-మొదటిపేజీ తరువాయి

చెందారన్నారు. "కృష్ణా వాటర్‌లో తెలంగాణకు అన్యాయం జరగొద్దని.. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌కు వివరించా.. పదేళ్ల పాటు అధికారంలో ఉండి.. టెలిమెట్రిక్ ఏర్పాటు చేయలేక పోయారు. పదేండ్ల పాటు తెలంగాణకు కృష్ణా జలాల్లో అన్యాయం జరిగేలా నిర్ణయం తీసుకున్నారు. పాలమూరు రంగారెడ్డి పూర్తి చేయలేదు. పదేండ్ల కాలంలో నీటి కేటాయింపులు సాధించలేదు. శ్రీశైలం, నాగార్జున సాగర్ రిపేర్లను కూడా మేమే ముందుకు తీసుకెళ్తున్నాం" అని ఉత్తమ్ తెలిపారు.

కాళేశ్వరం కూలితే.. స్వయంగా ఎన్‌డీఎస్‌ఏ రంగంలోకి దిగి విచారణ చేపట్టింది. ప్రాథమిక విచారణలోనే.. ప్రాజెక్టు డిజైన్ తప్పు ఉందని స్పష్టం చేసింది. నీళ్లు నింపవద్దని స్వయంగా ఎన్‌డీఎస్‌ఏ లిఖిత పూర్వకంగా లేఖ రాసింది. ప్రాజెక్టుల్లో కమీషన్ కోసం 12 శాతం వడ్డీకి రుణాలు తెచ్చారు.



ప్రాజెక్టుల రుణాలను నెగోషియేట్ చేసి 7 శాతానికి తగ్గించాం." అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

కృష్ణా జలాల్లో తెలంగాణకు 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కృష్ణా జలాల్లో 500 టీఎంసీల కోసం పోరాడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణకు చాలా అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. జగన్ హయాంలో పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచినా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ మౌనంగా ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ, బీఆర్ఎస్ నేతల జేబులు మాత్రం నిండాయని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, మేడిగడ్డ కూలిపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు పదేళ్లు అధికారంలో ఉండి కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన విమర్శించారు.

# మూడు స్థానాల్లో బీజేపీదే గెలుపు

**హైదరాబాద్/ భువనగిరి:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలను బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుస్తారిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన అన్నివర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీగా పోటీ చేస్తే ధైర్యం లేదు. అందుకే తెర వెనుక నాటకాలు ఆడుతున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు మూడు డీఏ లను పెండింగ్ పెట్టింది...కాంగ్రెస్ ప్రభుత్వం రెండు డీఏలను పెండింగ్ పెట్టింది. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పరిస్థితి లేదు. కాంగ్రెస్ ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తా అని హామీ ని అమలు చేయడం లేదు. రాహుల్ గాంధీ ,రేవంత్ రెడ్డి డిమాండ్ చేస్తున్న సంవత్సరం పూర్తి రెండు లక్షల ఉద్యోగులు భర్తీ చేసే ఉంటే అశోక్ నగర్ లైబ్రరీ రావాలి. సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ చేయకపోవడంతో పేద విద్యార్థుల బాధ పడుతున్నారు. పేద విద్యార్థులకు ఇస్తాను అన్న విద్య భరోసా కార్డు ఇవ్వలేదు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 317 జీవో తెచ్చి ఉద్యోగస్తులను ఇబ్బంది పెట్టింది.రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన ఏ ఒక హామీ కూడా అమలు చేయడం లేదు. మార్పు పేరుతో అధికారం లో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..ప్రజలకు



ఎలాంటి మార్పు రాలేదు.బి ఆర్ ఎస్ పార్టీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ వచ్చింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే దోపిడీ చూశాం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దోపిడీ చూస్తున్నాం.. కనీసం పార్టీ కి కానీ పదవికి రాజీనామా చేయకుండా ఎంపీ పోటీ చేసే దౌర్భాగ్యం పరిస్థితి తెలంగాణలో ఉందని ఎమ్మెల్యే దానం నాగేందర్ ను ఉద్దేశిస్తూ అన్నారు.

**'మాకు అన్ని వర్గాల మద్దతు ఉంది'**

రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఉపాధ్యాయులు అండగా ఉన్నారన్నారు కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిందని, అన్ని వర్గాలను రేవంత్ సర్కార్ మోసం చేసిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్?బీఆర్ఎస్ లు నాటకాలు ఆడుతున్నాయన్న కిషన్ రెడ్డి.. ఆ రెండు పార్టీలకు ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగే ధైర్యం లేదన్నారు. బీజేపీకి అన్ని వర్గాల మద్దతు ఉందని భువనగిరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్పష్టం చేశారు.

కాగా, వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మొత్తం 23 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా19 మంది చివరకు బరిలో ఉన్నారు. ఈ నెల 3న ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా 10వ తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 27న పోలింగ్ ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. సాయంత్రం ఓటింగ్ ముగిసే సమయంలో క్యూ లైన్‌లో ఉన్న వారికి టోకెన్ నంబర్లను ఇచ్చి, ఓటింగ్ వేసే ఏర్పాట్లు చేస్తున్నారు.

# దరఖాస్తులు దండిగా..

-మొదటిపేజీ తరువాయి

ఈపీడీఎస్ ఎఫ్ఎస్‌సీ ఆన్‌లైన్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. నిరంతర ప్రక్రియ అంటూ ఆదిలో వచ్చిన దరఖాస్తులు వచ్చినట్లే క్షేత్ర స్థాయి విచారణ జరిపి మంజూరు చేస్తూ వచ్చింది. కార్డుల సంఖ్య పెరిగిపోతుండటంతో మంజూరును నిలిపివేస్తూ దరఖాస్తులు మాత్రం స్వీకరిస్తూ వచ్చింది. దరఖాస్తుల పెండెన్సీ పెరిగిపోవడంతో 2021లో కొత్త వాటి స్వీకరణ ప్రక్రియను నిలిపివేసింది. అప్పటి వరకు వచ? వాటిని 360 డిగ్రీల్లో పరిశీలించి అర్హత గల కుటుంబాలకు కార్డులు మంజూరు చేసింది. అప్పట్లో మొత్తమ్మీద దాదాపు 60 శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. ఆన్‌లైన్ ద్వారా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల చేసుకునే వెసులుబాటు లేకుండాపోయింది.

**ప్రజా పాలనలో..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం నిర్వహించిన ప్రజాపాలనలో పేద కుటుంబాల నుంచి పెద్ద ఎత్తున కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చి చేరాయి. వాస్తవంగా అధికారికంగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ లేనప్పటికీ పేద కుటుంబాలు ఆరు గ్యారంటీల పథకాలతో పాటు ప్రత్యేకంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ప్రభుత్వం కూడా వాటిని ఆఫ్‌లైన్‌ల్లోనే స్వీకరించింది. వాటిని మాత్రం ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. అనంతరం ఇటీవల జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో రేషన్ కార్డులు లేని కుటుంబాలను గుర్తించి విచారణ జరిపింది. వార్డు సభలు ఏర్పాటు చేసి జాబితా ప్రకటిస్తామని ప్రకటించినప్పటికీ.. తీవ్ర వ్యతిరేకత రావడంతో తిరిగి ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తుల స్వీకరణకు సిద్ధమైంది.

# 22 లక్షలకే టెస్లా కార్...

**న్యూఢిల్లీ :** దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మె?దటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచారం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిందో చూద్దాం.భారత ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లి వచ్చారు. ఆ సమయంలో ఆయన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ లతో భేటీ అయ్యారు. దీంతో భారత్ లోకి టెస్లా ఎంట్రీ ఖాయం అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే దేశంలోని వివిధ విభాగాల్లో ఆ కంపెనీలో పని చేసేందుకు ఉద్యోగుల కోసం టెస్లా అన్వేషణ మొదలు పెట్టింది. అందుకు ఉద్యోగ ప్రకటనలను కూడా చేసింది. ప్రస్తుతం టెస్లా ఎప్పుడెప్పుడు భారత్ లోకి అడుగు పెడుతుందా అని చాలా మంది ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నెల నుంచి కార్ల ప్రియులకు టెస్లా కార్లు అందుబాటులో ఉంటాయని కంపెనీ ప్రకటించింది. దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మె?దటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచారం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిందో చూద్దాం.టెస్లా కంపెనీ తన కార్ల ఆవిష్కరణ, అద్భుతమైన పనితీరు, పర్యావరణానికి హాని తలపెట్టకుండా ఉండడం,



అత్యాధునిక డిజైన్, ఫీచర్ల కారణంగా అమెరికాలో ప్రజాదరణ పొందింది. దాంతో పాటు అక్కడి ప్రభుత్వం అందజేస్తున్నప్రోత్సాహకాలు, విస్తృతమైన సూపర్ చార్జర్ నెట్‌వర్క్ ల కారణంగా టెస్లా కార్లు కొనుగోలుదారులను ఆకర్షించాయి. కంపెనీ యజమాని అయిన ఎలోన్ మస్క్ తరచూ సోషల్ మీడియా ద్వారా టెస్లా కంపెనీ కార్ల గురించి ఇన్ఫర్మేషన్ ఇస్తూనే ఉంటాడు. దీంతో జనాల్లో ఎప్పుడూ ఈ కారు గురించిన చర్చలు నడుస్తూనే ఉంటాయి.వాస్తానికి కొన్నేళ్లుగా భారత్ మార్కెట్లో తమ వాహనాలను అమ్మాలని టెస్లా చూస్తుంది. ఎట్టకేలకు కంపెనీ నిరీక్షణకు తెరపడింది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నుంచి దేశంలో టెస్లా కార్లు అందుబాటులోకి రాబోతున్నాయి. అయితే.. ప్రస్తుతానికి దేశీయంగా ఉత్పత్తి ప్లాంట్లను నిర్మించడం, ఇక్కడే ఉపాధి అవకాశాలను పెంచడం వంటి కండీషన్లను పక్కనపెట్టి.. బెర్లిన్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయిన వాహనాలను దేశంలో కంపెనీ విక్రయించనుంది. ఇందుకోసం ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబైలలో షోరూంలను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ముంబైలోని బీకేసీ బిజినెస్ డిస్ట్రిక్ట్, ఢిల్లీలోని ఏరోసిటీలో షోరూమ్ లను ఏర్పాటు చేయనుంది టెస్లాటెస్లా తన కార్ల కోసం చాలా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వాడుతుంది. ఈ కార్లు ఒక్క సారి ఫుల్ చార్జీ చేస్తే ఎక్కువ దూరం ప్రయాణించగలవు. ఎలక్ట్రిక్ కార్లు కావడంతో పర్యావరణానికి కూడా హాని కలిగించవు. దీంతో పాటు కంపెనీ లాంగ్-రేంజ్ బ్యాటరీలు, సూపర్ చార్జర్ నెట్‌వర్క్‌లు, డ్రైవర్- ఫ్రెండ్లీ సిస్టమ్ ఏర్పాటు చేసింది. ఇవన్నీ ఉండడం వల్లే టెస్లా కార్లకు అంత క్రేజ్ ఏర్పడింది. సాధారణంగా భారత్ లో జనాభా ఎక్కువ అన్న సంగతి తెలిసిందే. అందుకే ఇతర దేశాలతో పోలిస్తే ఇక్కడ మార్కెట్ విస్తృతంగా ఉంటుంది. పైగా ఇక్కడ మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉంటారు. అలాంటి వారిని టార్గెట్ గా తీసుకుని టెస్లా తన కార్లను ఇక్కడ ప్రవేశ పెట్టాలని భావిస్తోంది. అందుకే వారందరికీ అందుబాటు ధరల్లో ఉండే విధంగా కేవలం రూ.22లక్షలకే టెస్లా కార్లను అందించాలని కంపెనీ ప్రణాళికలను రచిస్తుంది. ఇంకా అంత కంటే తక్కువ ధరకైనా ఇచ్చి మార్కెట్లో తన సత్తా చాటాలని భావిస్తుంది. అదే నిజం అయితే ప్రస్తుతం మార్కెట్ ను ఏలుతున్న కంపెనీలు తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సిందే.

## కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

నమోదు చేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ తిరుపతి వర్మ కోర్టుకు తెలిపారు. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల 23వ తేదీకి వాయిదా వేశారు. సీఎం కోర్టుకు వస్తుండడంతో.. నాంపల్లిలో కోర్టు వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఇక ఈ కేసు తదుపరి విచారణ మార్చి 23వ తేదీకి వాయిదా వేశారు. అయితే టీపీసీసీ చీఫ్ తిరుపతి వర్మ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతగా రేవంత్ రెడ్డి ఉన్న సమయంలో ఈ కేసులను నమోదు చేశారని కోర్టుకు వివరించారు.

## పాలమూరు బిడ్డలకు అండగా ఉంటాం..



**హైదరాబాద:** హైదరాబాద్ నగరానికి వచ్చిన పాలమూరు బిడ్డలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్నంలో 'పాలమూరు బిడ్డలు.. సంక్షేమ సంఘం' కార్యాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం సభ్యులు మంత్రికి బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. భారీ క్రేయిన్‌తో మంత్రిని గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ముంబయ్, పుణే నగరాలలోనే కాకుండా దేశ విదేశాల్లో అనేక ఆకాశ హర్మ్యాలు నిర్మించిన కూలీలు పాలమూరు కార్మికులేనన్నారు. ఎక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తే అక్కడికి వెళ్లి కూలీ పని చేసుకునే జీవించే నిస్వార్ధ జీవులు వారన్నారు. నగరంలో పొట్టకూటి కోసం వచ్చి లక్షలాది సంఖ్యలో నివాసం ఉంటున్న పాలమూరు వాసుల కష్ట సుఖాలు, సంక్షేమం కోసం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక సభ్యులు శ్రీధర్ పంతులు, రవీందర్, సంకి సత్యం, గోపాస్ చంద్రశేఖర్, బంగారి బండి, కుర్మయ్య, రాములు, లోకేష్?రెడ్డి, ప్రదీప్ రెడ్డి, గోపాల్, సాయి పాల్గొన్నారు.

## 'ఎస్సీ వర్గీకరణలో సీఎం రేవంత్ పాత్ర ఏమీ లేదు'



-మొదటిపేజీ తరువాయి

బయటపెట్టి.. వెంటనే వర్గీకరణ చేయాలి. దళితుల మధ్య పంచాయతీ పెట్టవద్దు... ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ఉండాలి. ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మరో మోసం చేశారు. వర్గీకరణకు, ఉద్యోగాల కల్పనకు ముఖ్యమంత్రి లింక్ పెడుతున్నారు. వర్గీకరణ వంకతో జాబు క్యాలెండర్ అమలును నిలిపివేయవద్దు. కోర్టు తీర్పు వచ్చి 6 నెలలు గడిచినా ఆలూలేదు చూలు లేదన్నట్లుగా ఉంది. రేవంత్ రెడ్డి మాటలు చెబితే నమ్మరని ఢిల్లీ నుంచి ప్రియాంగా గాంధీని తీసుకొచ్చి హామీ ఇప్పించారు. దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలకు బదులు 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు. ముఖ్యమంత్రికి ప్రభుత్వాన్ని నడపడం చేతకావడం లేదు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిన సీఎం రేవంత్ రెడ్డి..రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుదేలు చేశారు ఇప్పటికే కేసీఆర్ మంజూరు చేసిన దళిత బంధు నిధులను విడుదల చేయాలి. ధైర్యం ఉంటే 18 వేల దళిత కుటుంబాలకు దళిత బంధు డబ్బులను డిమాండ్ చేయాలి. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందే ఈ డబ్బులు విడుదల చేయాలి. ఎస్సీలకు బడ్జెట్ లో 33 వేల కోట్లు కేటాయించి... కేవలం 9800 కోట్లే ఖర్చు చేశారు. ముందుచూపుతో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కు కేసీఆర్ చట్టబద్ధత కల్పించాలి. రేవంత్ రెడ్డిది మనసున్న ప్రభుత్వం కాదు.. మానవత్వం లేదు. రేవంత్ రెడ్డి ఆలోచన చిన్నది ... చూపు పెద్దవాళ్లపైనే ఉంది. అందుకే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి పూలదండ కూడా వేయలేదు. అంబేద్కర్ ఆయన వారసులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారు. అంబేద్కర్ జయంతిలోపు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కేబినెట్ మొత్తం వెళ్లి పూలదండలు వేయాలి. లేదంటే ప్రభుత్వం మూసివేసిన గేట్లను బద్దలుకొట్టి మేమే అంబేద్కర్ ను గౌరవించుకుంటాం. అంబేద్కర్ ని గౌరవించని ముఖ్యమంత్రి... మన ఆకలిని అర్థం చేసుకుంటారా ? , అట్టడుగు వర్గాల వారిని వేలు పట్టుకొని ముందుకు నడిపించాలన్నది కేసీఆర్ ఆలోచన. పేదలు, అణగారిన వర్గాల కోసం పనిచేయాలని కేసీఆర్ ఎప్పుడూ అంటున్నారు. దళితులను ధనవంతులను చేయాలన్న ఉద్దేశంతో దళిత బంధును ప్రవేశపెట్టారు. ఎన్నికల కోసం... రానున్న తరాల కోసం కేసీఆర్ ఆలోచిస్తారు. అన్ని వర్గాలకు ఆత్మబంధువు అంబేద్కర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైంది రెండు మూడేళ్ల తర్వాత బీఆర్ఎస్ పార్టీ అధికారంలో వస్తుంది' అని కవిత స్పష్టం చేశారు.

## తెలంగాణలో రంజాన్ రచ్చ

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో పూర్తిస్థాయిలో మార్పులు కనిపిస్తున్నాయి. మతం హైలెట్ అవుతోంది. అదే పనిగా కుల, మతాలను వాడేసుకుంటున్నారు మూడు పార్టీల నేతలు. తాజాగా రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు గంటపాటు వెసులుబాటు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై బీజేపీ రచ్చ ప్రారంభించింది. నిన్నటి వరకు బీసీ కుల గణనలో ముస్లిం బీసీలు అని పేర్కొడంపై బీజేపీ నేతలు మండిపడ్డారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అయితే బీసీ ముస్లింలు ఏంటి అని, తొలగించాలని డిమాండ్ చేశారు. దానిని తొలగిస్తే బీసీ రిజర్వేషన్ల పెంపు విషయం ఆలోచిస్తామని తెలిపారు. ఇక తాజాగా రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు వెసులుబాటుపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అవకాశం హిందువులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నిస్తోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ సడలింపు విధానం మొదలు పెట్టింది. పదేళ్లు కొనసాగించింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా పాత ఉత్తర్వులనే ఇచ్చింది. వారు స్పెసిఫిక్‌గా ఆ సమయంలో ప్రార్థనలకు వెళ్లాలి కాబట్టి అవకాశం కల్పిస్తున్నారు. గతంలో ఎవరూ అభ్యంతరం తెలుపలేదు. కానీ ఈసారి బీజేపీ దీనిని తప్పుపడుతోంది. ప్రభుత్వం తీరుపై విమర్శలు చేస్తోంది. అలాంటి ఛాన్స్ ఇవ్వడం కరెక్ట్ కాందటున్నారు ఆ పార్టీ నేతలు. ముస్లింలకు అవకాశం ఇస్తే మీకేం ఇబ్బంది అంటున్నారని, హిందువులకు ఇవ్వలేదు కదా అంటున్నారు. ఇక్కడే అసలు రాజకీయం మొదలైంది.బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలకు అధికార కాంగ్రెస్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హిందువుల పండుగలకు కూడా అవసరమైనప్పుడు వెసులుబాటు ఇస్తున్నామని చెబుతోంది. అయినా బీజేపీ హిందువులకు ఇవ్వడం లేదని గట్టిగా వాయిస్


## సంపాదకీయం

# 'ఆపరేషన్ కగార్'తో జరిగేదేమిటి?

నక్సలైట్ ఉద్యమం పూర్తిగా హింసను వది లిపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో పాల్గొనా ల్సిన అవసరం ఉంది. అలాగే, ప్రభుత్వం తిరుగుబాటుదారుల ప్రాథమిక సమస్యల ను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవా లి. భూసంస్కరణలు, గ్రామీణ అభివృద్ధి, సామాజిక, -ఆర్థిక, న్యాయం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. తిరుగుబాటుదారులకు సామాజిక జీవితంలో తిరిగి చేర్చేందుకు పునరావాస ప్రణాళికలు రూపొందించాలి. సాయుధ పోరాటం ద్వారానే మార్పును తేవగలదనే లక్ష్యంగా ఉండవచ్చు. కానీ, చారిత్రకంగా చూస్తే ప్రజాస్వామ్య మార్గమే స్థిరమైన పరిష్కారం. హింసను వదిలిపెట్టి ప్రజా స్వామ్య వ్యవస్థలో సమస్యలను పరిష్కరించుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధిని, శాంతిని సాధించవచ్చు. సమాజ మార్పును సాయుధ పోరాటం ద్వారా సాధించాలని ప్రయత్నించడం ఒక సిద్ధాంతానికి ఆచరణ రూపం కావచ్చు. కానీ చారిత్రక క్రమంలో దీర్ఘకాలిక సంఘర్షణలు భారీ ప్రాణ నష్టం చేకూరుస్తాయి. సామాజిక అస్థిరతలకు దారితీస్తుంది. దీనికి విరుద్ధంగా ప్రజాస్వామ్య విధానాలను అనుసరిస్తే ఆ సమస్యలను పరిష్కరించేందుకు, రాజకీయ లక్ష్యాలను సాధించేందుకు స్థిరమైన, సమగ్ర మార్గాన్ని అందిస్తుంది. గ్లోబల్ పీస్ ఇండెక్స్ నివేదికల ప్రకారం గత దశాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన వివిధ సాయుధ సంఘర్షణలు ప్రధానంగా అధికారం పట్ల నిషేధం విధించే ప్రబలమైన పాలక వ్యవస్థల కిందే చోటుచేసుకున్నాయి. ముఖ్యం గా మధ్యప్రాచ్యం, ఉత్తరాఫ్రికా, ఉప సహారా ఆఫ్రికాలో ఇవి మరింత తీవ్రంగా కనబడుతున్నాయి. ఈ హింస తీవ్ర మానవీయ సంక్షోభాలకు కారణమవ్వడంతో పాటు, ఆర్థిక పురోగతిని అడ్డుకుంటూ, సామాజిక సమగ్రతను చెదరగొట్టాయి. దీని విరుద్ధంగా, ప్రజాస్వామ్య పాలనను స్వీకరించిన దేశాలు ఎక్కువ స్థిరతను, అభివృద్ధిని సాధించాయి. ఉదాహరణగా కోల్డ్‌వార్ ముగిసిన తర్వాత, ప్రజాస్వామ్య మార్గాన్ని అవలంబించిన తూర్పు యూరోప్ దేశాలు, రాజకీయ స్థిరతను, ఆర్థిక వృద్ధిని అనుభవించాయి. మార్పు సులభంగా రాకపోయినా, దీర్ఘకాలికంగా ప్రజాస్వామ్యం, పౌరసంబంధాల పెరుగుదల, ప్రభుత్వ జవాబుదారీతనం, మానవ హక్కుల పరిరక్షణ వంటి ప్రయోజనాలను అందించింది.

అరబ్ స్ప్రింగ్ ప్రజాస్వామ్య పోరాటానికి, సాయుధ పోరాటానికి మధ్య వ్యత్యాసాన్ని బహిరంగంగా చూపిస్తుంది. ట్యునీషియాలో ప్రశాంత ఉద్యమం ప్రజాస్వామ్య సంస్కరణలకు దారి తీసింది. అయితే సిరియా లాంటి దేశాలు సాయుధ పోరాటంలో నలిగిపోగా, అవి తీవ్ర మానవీయ సంక్షోభాలను ఎదుర్కొంటూ తీవ్ర అస్థిరతను అనుభవించాయి. సమాచార విశ్లేషణలు కూడా ప్రజాస్వామ్య మార్గాన్నే సమర్థిస్తున్నాయి. జర్నల్ ఆఫ్ పీస్ రీసెర్చ్‌లో ప్రచురితమైన అధ్యయనంలో ప్రజాస్వామ్య దేశాలు, నియంతృత్వ పాలన కలిగిన దేశాలతో పోలిస్తే అంతర్గత సంఘర్షణలను తక్కువగా ఎదుర్కొంటాయని కనుగొన్నారు. భారతదేశంలోని నక్సలైట్, మావోయిస్టు తిరుగుబాటు, సామాజిక-, ఆర్థిక అసమానతలు, రాజకీయ వివక్షను ఎదుర్కొనే అసంతృప్తుల నుండి జన్మించింది. అయితే, ఇది సాయుధ పోరాటాన్ని ఆశ్రయించడంతో వేలాది మంది మరణించగా ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడింది. 1967లో పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్బరీలో భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా రైతుల తిరుగుబాటు నక్సలైట్ ఉద్యమానికి ఆరంభంగా మారింది. ఆ తర్వాత, ఇది పెద్ద ఎత్తున రక్తపాతం, విధ్వంసం సృష్టిస్తూ దేశంలోని తూర్పు, మధ్య, దక్షిణ భారత ప్రాంతాల్లో విస్తరించింది. 1980 నుండి 2015 మధ్యకాలంలో ఈ ఉద్యమం 20,012 మంది మరణాలకు కారణమైంది. ఇందులో 4,761 మంది నక్సలైట్లు, 3,105 మంది భద్రతా సిబ్బంది, 12,146 మంది సాధారణ పౌరులు ఉన్నారు. 2010 నుండి సంవత్సరానికి సగటున 417 మంది సాధారణ పౌరులు మావోయిస్టుల హింసకు బలయ్యారు. నక్సలైట్ హింస వల్ల పలు రాష్ట్రాల్లో పెట్టుబడులు తగ్గిపోయాయి, మౌలిక వసతుల అభివృద్ధి నిలిచిపోయింది, విద్య-, ఆరోగ్య సేవలు ప్రభావితమయ్యాయి. పేదరికం, వెనుకబడిన ప్రాంతాలు మరింత వెనుకపడటం జరిగింది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం అనేక వ్యూహాలను ప్రయోగించింది. 2009లో ప్రారంభమైన ఆపరేషన్ గ్రీన్ హంట్ కింద 75,000 మంది సైనికులు, పారామిలిటరీ దళాలను నక్సలైట్ ప్రభావిత రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు. అయితే, దీనివల్ల కొంతమంది తిరుగుబాటుదారులను నిర్మూలించినా, అనేక మందిపై మానవ హక్కుల ఉల్లంఘనల ఆరోపణలు రావడంతో ఈ పోరాటం మరింత సంక్లిష్టంగా మారింది. పార్టీలు వేరైనా కాంగ్రెస్, బిజెపి నేతల అసలు లక్ష్యం ఈ దేశంలో అడవులు, గనులు, పోర్టులు, ప్రభుత్వరంగ సంస్థలను, ప్రజల సహజ సంపదను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు ధారాదత్తం చేయడమే. కనుక ఈసారి చత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ల సందర్భంగా హోం మంత్రి అమిత్ షా 'మావోయిస్టు రహిత భారత్ అనే స్వప్నం సాకారమవుతోంది' అన్నారు. త్వరలో దేశంలో 'మావోయిస్టు ఉద్యమం' అంతరిస్తుంద'ని అన్నారు. ఇంతకు ముందు చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు, ఇప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పుడు నక్సల్స్‌ను రూపుమాపేందుకు ఫేక్ ఎన్‌కౌంటర్లతో సైనిక బలగాలతో వైమానిక దాడులు చేశారు. ఆధునిక ఆయుధాలతో ఉద్యమాన్ని అణచివేసేందుకు గట్టిగా కృషి చేస్తూనే ఉన్నారు. అయినా అది కొనసాగుతూనే ఉంది. కానీ ఎందరో నక్సల్స్ మరణించినా ఈ ఉద్యమం ఏం సాధించింది? ఆత్మపరిశీలన చేసికొని సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటే మంచిది. రాజ్యం బలంగా ఉంది. కక్షతో ఉంది. ఇప్పుడు ఉన్న దారి వెనుకకు తగ్గటం మంచిది. నక్సలైట్ ఉద్యమం దశాబ్దాలుగా సాగుతున్నా తన లక్ష్యాలను సాయుధ పోరాటం ద్వారా సాధించలేకపోయింది. దీని విరుద్ధంగా ప్రజాస్వామ్యాన్ని స్వీకరించిన రాష్ట్రాలు మేలైన అభివృద్ధిని సాధించాయి. ఉదాహరణగా కేరళను పరిశీలిస్తే అక్కడ వామపక్ష రాజకీయాలు ప్రభావవంతంగా ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థకు కట్టుబడి ఉండటం వల్ల అది నక్సలైట్ హింసను నివారించగలిగింది. సమగ్ర భూసంస్కరణలు, సమాజ సంక్షేమ కార్యక్రమాలు, విద్య -ఆరోగ్య రంగాల్లో మెరుగైన అభివృద్ధి కేరళను మిగిలిన రాష్ట్రాల కంటే ముందుకు నడిపించాయి. ఇక ఢిల్లీలో అవినీతికి వ్యతిరేక ఉద్యమం నుండి ఉద్భవించిన ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) ప్రజాస్వామ్య ప్రక్రియను అనుసరించి విజయాన్ని సాధించింది. ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చి విద్య, ఆరోగ్యం, ఇతర ప్రజాసేవలను మెరుగుపరిచింది. ఇది ప్రజాస్వామ్య మార్గంలో మార్పు సాధ్యమనే విషయాన్ని నిరూపించింది. నక్సలైట్ ఉద్యమం పూర్తిగా హింసను వదిలిపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో పాల్గొనాల్సిన అవసరం ఉంది. అలాగే, ప్రభుత్వం తిరుగుబాటుదారుల ప్రాథమిక సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. భూసంస్కరణలు, గ్రామీణ అభివృద్ధి, సామాజిక, -ఆర్థిక, న్యాయం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. తిరుగుబాటుదారులకు సామాజిక జీవితంలో తిరిగి చేర్చేందుకు పునరావాస ప్రణాళికలు రూపొందించాలి. సాయుధ పోరాటం ద్వారానే మార్పును తేవగలదనే లక్ష్యంగా ఉండవచ్చు. కానీ, చారిత్రకంగా చూస్తే ప్రజాస్వామ్య మార్గమే స్థిరమైన పరిష్కారం. హింసను వదిలిపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యలను పరిష్కరించుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధిని, శాంతిని సాధించవచ్చు. నక్సలైట్ ఉద్యమం అసమానతల సమస్యలనుండి పుట్టినా హింసాత్మక మార్గాన్ని అనుసరించడం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరిగింది. ప్రజాస్వామ్య మార్గాన్ని స్వీకరించడం ద్వారానే అసమానతలను తగ్గించి, అభివృద్ధి సాధించగలం. నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో శాశ్వత శాంతి, న్యాయబద్ధమైన మార్పు రావాలంటే ప్రజాస్వామ్య మార్గాన్నే అనుసరించాలి.

# తెలుగుకు పట్టం కట్టాలి




జంతువుల నుండి మానవుని వేరు చేసేది భాష ఒక్కటే. భాష లేకపోతే మన భావాలను ఇతరులతో వ్యక్తీకరించడం సాధ్యం కాదు. సమాజం ద్వారా వ్యక్తి లోనికి ప్రవేశించి వ్యక్తిని సామాజికుడిని చేసేది మాతృభాష. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృభాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతోంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉంటుంది.. ఇదంతా గత కాలం గురించి పూర్తిగా తెలిసిన తెలుగు వారికి, తెలియనిది ఏమీ కాదు. ఆంగ్ల మాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. వెనుజులకు చెందిన వర్తకుడు నికొలో డా కాంటి భారతదేశం గుండా ప్రయాణిస్తూ, తెలుగు భాషలోని పదాలు ఇటాలియన్ భాష వలె అజంతాలు (అచ్చు చివరన కలిగి) గా ఉండటం గమనించి తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా 1402 లోనే ప్రశంసించారు. పరభాష ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం పూర్తిగా అశాస్త్రీయమని, కాలహరణ హేతువని, బావి పౌరులను బానిసలుగా చేస్తుందని విద్యా వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పిల్లల సొంత ఆలోచనలను పెంపొందించడానికి, వారి సాంస్కృతిక బానిసత్వానికి మార్గం ఏర్పడుతుందని, విజ్ఞానానికి - విద్యార్థులకు మధ్య ఒక అడ్డుగోడలా సృష్టిస్తుందని, తమ చుట్టూ ఉన్న జీవిత విలువలను తెలియని విద్యార్థులను, విషయ పరిజ్ఞానం లోతుగా తెలీని, ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు, నోట్సు కాపీ చేస్తూ, కంఠస్తం చేసే యంత్రాలుగా మారుస్తుందని విద్యాధికుల, మానసిక శాస్త్ర వేత్తల భావన. తనకు అర్థం కాని, సాధికారికత ఏమాత్రం చేకూర్చని భాషకు సంబంధించిన విషయాలను, బట్టీ పట్టి తమ తల్లిదండ్రులను మురిపింప చేస్తూ, తమను తాము, తమ పోషకులను, మోసం చేసుకోవడం అవుతుందని విజ్ఞులు, ప్రాజ్ఞులు ఎంత మొత్తుకున్నా, అర్థం చేసుకునే వారు భూతద్దానికీ అగుపించడం లేదంటే అతిశయోక్తి లేదు...మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనుమతించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతాయని హెచ్చరించారు ... ప్రఖ్యాత ఆంగ్ల కవి విలియం షేక్స్పియర్ ఏమి చదవుకుని, ఆంగ్ల సాహిత్య శిఖరంలా ఎదిగారనేది అర్థం చేసుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు 9.3 కోట్ల మందికి మాతృభాషగా ఉంది. భారతావనిలో హిందీ 366 మిలియన్ల, బెంగాలీ 83 మిలియన్ల, తెలుగు 74 మిలియన్ల, తర్వాత మరాఠీ 72, తమిళం 61, కన్నడం 55, ఉర్దూ 52, గుజరాతీ 46, మలయాళం 33, ఒరియా 33 మిలియన్ల మంది మాట్లాడుతూ 10 స్థానాలలో ఉన్నారు. తెలుగు భాషను 2008 అక్టోబరు 31న భారత ప్రభుత్వం ప్రాచీన భాషగా గుర్తించింది. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణా, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దు కుంటోంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేజీ నుండి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం పెదదామన్న సీఎం జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని, హై కోర్టు నిర్ద్వందంగా త్రోసి పుచ్చింది. తెలుగు భాషాభిమానులు ప్రపంచ వ్యాప్తంగా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. ఇదైనా పాలకులకు గుణపాఠం కావాలి. ప్రైవేటు పాఠశాలలో తెలుగు మాధ్యమంలో, ప్రాథమిక విద్య దాదాపు కనుమరుగయింది. తెలుగు భాషకు.. తెలుగు తనానికి చోటు లేకుండా పోతున్నది. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు " తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు రాష్ట్రాలలో తెలుగును నిర్లక్ష్యం చేస్తుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ, అహమ్మదాబాద్, సూరత్ లాంటి పట్టణాలలో, తెలుగు వారికోసం తెలుగు మాధ్యమ బడులు నడిపారు. ఇప్పటికీ అవి నడుస్తూనే ఉన్నాయి. అంతే కాదు, 2017లో కేంద్ర ప్రభుత్వ బళ్ళలో కూడా తెలుగు తప్పని సరి అని ప్రధాని అన్నారు కూడా. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, "మాతృ భాష కళ్ళ వంటిది, పరాయి భాష కళ్ళద్దాల వంటిది, కళ్లు లేకుండా, అద్దాలు పెట్టుకోవడం వల్ల ఉపయోగం శూన్యం". అన్న మాటలను మననం చేసుకోవాలి. మారిషస్ లో తెలుగు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయ స్థాయి కోర్సుల నిర్వహణబీ ఆస్ట్రేలియా ప్రభుత్వం అక్కడి పాఠశాలల్లో తెలుగును ఐచ్ఛిక అంశంగా చేరుస్తూ, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో పన్నెండో తరగతి వరకు తెలుగు భాషను నేర్చుకునే అవకాశం కలుగుతున్నది. అమెరికాలో తెలుగు వారి కోసం బ్యాలెట్లపై ఇటీవలే తెలుగులో ముద్రించడం వంటి అంశాలను గమనించాలి. పరదేశీయుడైనా, ఆంగ్ల భాష మాతృభాష అయినా, ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగిగా భారత దేశానికి వచ్చి, విధి నిర్వహణ కోసం తెలుగు భాష నేర్చుకుని, నాటికి కరడుగట్టి, మినుకు మినుకు మంటూ, ఆరి పోవడానికి సిద్దంగా ఉన్న తెలుగు భాష ఉద్దరణకు బ్రౌన్ తీసుకున్న చొరవను, సహస్రాధిక వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించడం, పాఠశాలలు స్థాపించి, ఉచిత విద్య నేర్చుకునే అవకాశం కల్పించడం, ప్రాచీన గ్రంథాలను అర్థం చేసుకోవడానికి ఏకంగా నిఘంటువుని అందించడం ద్వారా తెలుగు భాషా, సాహిత్య వికాసానికి సి. పి. బ్రౌన్ అందించిన సేవలను ఒకసారి గుర్తు చేసుకోవాలి. గొప్పలను ప్రదర్శించడం కాదు... గొప్పలను నిలబెట్టు కోవడమే గొప్ప.

# మారిషస్‌లో తెలుగు వెలుగు



ఆఫ్రికా ఖండ తీర ఆగ్నేయ తీరప్రాంతాల్లో 2000లో మీటర్ల దూరంలో హిందూ మహా సముద్రంలో ఉన్న ద్వీప దేశం మారిషస్. 2040 చ.కి.మీల వైశాల్యం కలిగి, పోర్టు లూయిస్ రాజధానిగా దాదాపు 12 లక్షల పై చిలుకు జనాభా కలిగి, ఆంగ్లం, తెలుగు అధికార భాషలుగా, మారిషియన్ క్రియోల్, ఫ్రెంచి, చైనీస్ ఉర్దూలతో పాటు, భోజ్ పూరి, మరాఠీ, తమిళం, ఉర్దూ తదితర భారతీయ ప్రాంతీయ భాషలు గా కలిగి ఉంది. 1630 - 1710 డచ్ కాలనీగా 1715 - 1810 మధ్య ఫ్రెంచ్ కాలనీగా తర్వాత 1968 వరకు బ్రిటిష్ కాలనీల నుండి తర్వాత స్వాతంత్రం పొందింది. 1903లో పైచెల్లిసును ప్రత్యేక కాలనీ గా రూపొందించిన తర్వాత మారిషస్ క్రమానుగత అభివృద్ధి జరుగు తున్నది. ఆఫ్రికా దేశాల మానవ అభివృద్ధి జాబితాలో ద్వితీయ స్థానంలో ఉన్న మారిషస్ హిందూ యిజం అతి పెద్ద మతంగా ఉన్న ఏకైక ఆఫ్రికా దేశంగా ప్రత్యేకతను కలిగి ఉంది. రైతులు చెరకు పొలాలలో పని చేయడానికి పెద్దసంఖ్యలో భారత దేశం నుండి కార్మికులను తీసుకు వచ్చారు. 1834 - 1921 మధ్యలో ద్వీపంలో సుమారు 5 లక్షల మంది కార్మికులు పనిచేసారు. నేడు మారిషస్ జనాభాలో 68% కంటే ఎక్కువ మంది భారతీయ మూలానికి చెందిన వారు, సాధారణంగా ఇండో - మారిషియన్లు అని పిలుస్తారు. ప్రైవేటు వ్యవసాయ దారుల క్రింద కూలీలుగా పనిచేయటానికి 1835 లో కిష్టమ్, వెంకటపతి, అప్పయ్య అనే ముగ్గురు తెలుగు వారు కాంది శీకులుగా తొలిసారిగా మారిషస్‌లో అడుగు పెట్టారు. ఆ మరుసటి సంవత్సరం గౌంజన్ అనే ఓడలో దాదాపు 30 మంది తెలుగు వారు ఆ ద్వీపంలో కాలు పెట్టారు. కాకినాడ సమీపాన వున్న 'కోరంగి' రేవు నుండి బయలు దేరి వచ్చినందుకు వాళ్లని "కోరంగి వాళ్ళు" అని, వారు మాట్లాడే తెలుగు భాషకు 'కోరంగి భాష' అని పిలిచేవారు. 1843 సంవత్సరంలో దాదాపు 35 ఓడల్లో భారతీయులు మారిషసు వలస వచ్చారు. వారిని తీసుకుని వచ్చిన ఓడల పేర్లు సిటీ ఆఫ్ లండన్, కింగ్ స్టన్, ఫ్లవర్ ఆఫ్ ఉగీర్, సుల్తాన్, సిరంగపట్నం, బాబా బ్రాహ్మిన్, కోరంగి పికెట్ మొదలైనవి. 1834లో పుట్టిన ఊళ్లను విడిచి, చెరుకు తోటల్లో పని చేసేందుకు కూలీలుగా మారిషస్ వెళ్లిన తెలుగు వారు మాత్రం తమ తరువాతి తరం వారు కూడా తెలుగు భాషను ప్రేమించి, మాట్లాడేలా పునాది వేశారు. మాతృ భాషకు బ్రహ్మో త్సవం జరిపారు. తెలుగుకు పట్టాభిషేకం చేస్తున్నారు. వారు తమతో తీసుకెళ్లిన వ్యవసాయ పరికరాలైన పలుగు, పారతో పాటు "పెద్ద బాలశిక్ష, రామాయణ, మహాభారతం" వంటి ఇతిహాస గ్రంథాలు, అక్కడి వారిని తెలుగు వారసులుగా తీర్చిదిద్దే ప్రయత్నానికి దోహద పడుతున్నాయి. అవే ఇప్పటి ఆరవ తరం తెలుగువారూ భాషాయజ్ఞంలో మమేకం కావడానికి కొండంత ఆసరాగా నిలుస్తున్నాయి. మారిషస్ దేశానికి వెళ్లిన తెలుగువారు తొలుత తమ భాషా, సాంప్రదాయాలను నిలుపు కోవడానికి ఇబ్బందులను ఎదుర్కొన్నా, అక్కడికి వెళ్లిన వారిలో మేబర్ ప్రాంతానికి చెందిన పండిట్ గుణ్ణయ్య 1930లో తెలుగు భాషా వికాసానికి నడుం కట్టారు. ఇలా 1947లో ముందు మారిషస్ ఆంధ్ర మహా సభ, తర్వాత నామాంతరం చెంది మారిషస్ "తెలుగు మహా సభ"గా ఆవిర్భవించింది. దాన్ని వారు తెలుగు భాషామ తల్లి ఆలయంగా భావిస్తున్నారు.. ప్రస్తుతం మారిషస్ దేశంలో తెలుగు కుటుంబాల్లో ఆరవ తరం వారు సైతం, తమ పెద్దలు వేసిన బాటలో నడుస్తుండటం ఇక్కడి తెలుగు వారికి స్ఫూర్తిదాయక అంశం. మారిషస్ దీవిలోని మొత్తం జనాభా దాదాపు 13 లక్షలైతే, తెలుగువారు 1లక్షమందికి పైగా ఉన్నారు. వీరికోసం సుమారు 300 తెలుగు పాఠశాలలు నడుస్తుండగా, 190 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. ప్రాథమిక తరగతులలో దాదాపు 10 వేల మంది విద్యార్థులు తెలుగు మాధ్యమంలో విద్యను అభ్యసి స్తున్నారు. మాధ్యమిక, ఉన్నత విద్య లో తెలుగు ద్వితీయ భాషగా ఉంది. ఉన్నత విద్యకోసం మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం పని చేస్తుంటే, తెలుగు మహాసభ, తెలుగు సాంస్కృతిక మండలి, తెలుగు యువ సంఘం, అనేక ఉప సంఘాలు సమన్వయంతో పని చేస్తున్నాయి. వీటికి మారిషస్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, పూర్తిస్థాయిలో ఆర్థికంగా చేయూత నిస్తున్నది. ఫ్రెంచికి దగ్గరగా ఉండే "క్రియోల్" వారి మాతృభాష అయినా, స్వ భాషాభిమానంతో, తెలుగును ద్వితీయ భాషగా ఎంచుకొని తెలుగును బతికిస్తున్నారు. ముఖ్యంగా ధర్మపురి నరసింహ శతకం, వేమన శతక పద్యాలకు వారు పెద్దపీట వేయడం, క్షేత్రయ్య అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు కీర్తనలు, నరసింహ శతకం, నేర్చు కోవడంతో పాటు తెలుగు సంప్రదాయాలనూ పూర్తిస్థాయిలో పాటించడం విశేషం. ఇటీవల అక్కడి విద్యార్థులే ఓ కథా సంకలనం వెలువరించడం వారికి తెలుగు గల అభిమానానికి, ప్రేమకు తార్కాణం. మారిషస్‌లో ఓ ఆరాధ్య భావంతో తెలుగుకు బ్రహ్మోత్సవాలు 2018లో ఆగస్టు 20నుండి నిర్వహించి, అందులో భాగంగా, పద్య పఠన పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతి ప్రదానంతో పాటు ఒక్కోరోజు ఒక్కో తెలుగు సాంప్రదాయంపై అవగాహన కల్పించేందుకు వీలుగా సదస్సులను నిర్వహించారు.మారిషస్ దీవిలో తెలుగు భాషోన్న తికి సర్వస్వాన్ని ఫణంగా పెట్టి "సంజీవ నరసింహ అప్పడు" పని చేస్తున్నారు. ఆయన ఆ దేశ తెలుగు పరీక్షల విద్యాధికారి, రేడియో వ్యాఖ్యాత, జర్నలిస్ట్. మారిషస్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ తెలుగు విభాగ అధికారి. తెలుగు ప్రాంతాలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ అక్కడి తెలుగు వికాసానికి కృషి చేస్తున్నారు. తెలుగు తనాన్ని నిలుపు కొనేందుకు మారిషస్ తెలుగు మహాసభ, అక్కడి ప్రభుత్వం గట్టి సంకల్పంతో పని చేస్తున్నాయి. తెలుగు మహాసభ దేశ రాజధాని పోర్టు లూయిస్ లోని రాయల్ రోడ్డులో ప్రధాన కార్యాలయం కలిగి, ఏడు ప్రాంతీయ కమిటీలు, 90 శాఖలు క్రియా శీలకంగా పని చేస్తున్నాయి అంటే, ఆ సంస్థ తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషి చెప్పకనే చెబుతున్నది. తెలుగు వారికి ప్రీతి పాత్రమైన ఉగాదితో పాటు వినాయక చవితి, దీపావళి, సంక్రాంతి జాతీయ సెలవుదినాలుగా పాటించడం గమనార్హం. తెలుగు వారి సంస్కృతి ప్రతీకలైన పండగలు, పబ్బాలు ఆచరిస్తున్నారు. ప్రస్తుతం తెలుగువారిచే నిర్మితాలైన 350 దేవాలయాలూ తెలుగు భాషా వికాసానికి కేంద్రాలుగా ఉన్నాయి.

# అమనగల్ రైతు దీక్ష మీద అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారు

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో బి ఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్ మాట్లాడుతూ,కనీస పరిజ్ఞానం లేకుండా కె టి ఆర్ దీక్ష పై మాట్లాడుతన్న కాంగ్రెస్ పార్టీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, రైతుల కాంగ్రెస్ పాలనలో హాయిగా వున్నారని మాట్లాడడం సరికాదు అని నిజాలు తెలుసుకొని మాట్లాడాలి అన్నారు. గ్రామాల్లో వాకబు చేస్తావా లేదా పాల సెంటర్ వద్ద అడుగుతావా బ్యాంక్ దగ్గర నిలబడుతావా ఒక గంట సమయం ఉంటే నీకు అవగతం అయితది రైతుల ఆవేదన 2 లక్షల రుణమాపీ ఎంత మంది కి ఐంది మీరు చెబుతున్న భరోసా ఎంత మందికి పడ్డది 5 పాల బిల్లులు ఎందుకు పెండింగ్ లో ఉన్నాయి అని అధికారంలో వున్నరు కదా మీకు లెక్కలు తెలవకపోతే ఎ ఇ ఓ లనో ఎ ఓ లనో అడగండి అని నిజాలు తెలుసుకొకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడి అబాసు పాలు కావొద్దు పార్టీలో మెప్పు పొందాలనే ని తాపత్రయం రైతుల దగ్గర వున్న పేరు కూడా పోతుంది అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు మాట్లాడేది నేర్చుకోండి అని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్అన్నారు. ఈకార్యక్రమంలో ,అంజి యాదవ్,గుండ్య నాయక్, యాదయ్య గౌడ్ శ్రీను నాయక్ పాల్గొన్నారు.



# మరో రెండు రోజులు జాబ్ మేళ




## టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఛైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో మహిళ జాబ్ మేళ.తేదీ 21.02.2025 శుక్రవారం 22.02.2025 శనివారం రోజున కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని కల్వకుర్తి పట్టణ ప్రాంత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# సివిల్ సప్లై హమాలీలను ప్రభుత్వం నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు రాములు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** సివిల్ సప్లై గోదాం హమాలీల జిల్లా విస్తృత సమావేశం కల్వకుర్తి పట్టణంలోని సివిల్ సప్లై గోదాం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు రాములు పాల్గొని ప్రసంగించారు. సివిల్ సప్లై పోదాం హమాలీల రేట్ల ఒప్పందం గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినప్పటికీ జీవో విడుదల కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతున్నప్పటికీ జీవో విడుదల చేయకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో హమాలీలు సమ్మెకు దిగి పోరాడి సాధించుకుని నందున హమాలీలను అభినందిస్తున్నట్లు తెలిపారు.సివిల్ సప్లై గోదాం హమాలీలు రాష్ట్రవ్యాప్తంగా 5,000 మంది ఉన్నారని అనేక సంవత్సరాల నుండి ఈ వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న వారి శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదని పనిచేస్తున్నదేమో ప్రభుత్వ రంగ సంస్థ అయినప్పటికీ ప్రభుత్వపరంగా తగిన గుర్తింపు లేదని అన్నారు హమాలీ రేట్లు పెంచుకోవడానికి ఒక పోరాటం ,అది జీవో గా రావడానికి ఒక పోరాటం, జీవో అమలు చేయడానికి ఇంకో పోరాటం ,ఇలా కష్టం చేసి అడుక్కోవలసి వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వమేమో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోర్టులను తీసుకొచ్చి కార్మికులకు సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా వారి హక్కులను కాలరాశి బడా పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆరాటపడుతున్నదని అన్నారు మొన్న కేంద్ర ప్రభుత్వం నిర్మల సీతారామన్ భారీ బడ్జెట్ హమాలీలకు అసంఘటితరంగా కార్మికులకు వారి ప్రయోజనాల కోసం బడ్జెట్లో కేటాయించింది శూన్యమని ఇప్పటికైనా బడ్జెట్ సవరించాలని సిఐటియు సిఐటియు అనుబంధ సంఘాలు దేశవ్యాప్తంగా అనేక రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నదని అన్నారు రాబోయే రోజుల్లో కార్మిక వర్గమంతా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తమ హక్కుల కోసం ఐక్య పోరాటాలకు సిద్ధపడాలని ఆయన పిలిపించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు తో పాటు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్రెడ్డి, కె.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి, పరశురాములు పాల్గొని మద్దతు తెలిపారు. మరియు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు సిపిఎం నాయకులు ఏపీ. మల్లయ్య సివిల్ సప్లై పోదాం హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ .బాలయ్య స్థానిక నాయకులు యాదయ్య, కృష్ణ ,నరేష్ ,పర్వతాలు, జంగయ్య, బీరయ్య మల్లేష్ , శివ తదితరులు పాల్గొన్నారు.




# మహిళల ఉచిత బస్ పథకంపై ప్రభుత్వం పునరాలోచించాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నాగర్ కర్నూల్ పట్టణంలో శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయం లో సమావేశం లో దాసరి నిరంజన్ యాదవ్. ప్రెసిడెంట్ మాట్లాడుతూ, దేశం లో ఏ రాష్ట్రము లో లేని 6 గ్యారంటీ పథకములలో మొదటి పథక మైన ఉచిత మహిళా బస్ పథకం అమలు అభినందనీయం, హర్షనీయం కాని మహిళ ల శాతం బస్ లలో పెరుగుట వలన ఇతర ప్రయాణికులు సకాలములో తమ గమ్యాన్ని చేరలేక పోవుచున్నారు.మరియు బస్సులు పెంచుతామంటూ రవాణా శాఖ వారు ప్రస్తుతం ఉన్న బస్సు లే నడుపుచుండుట వలన ప్రయాణికుల రద్దీ పెరుగుట వలన ఇబ్బందులు పడుచున్నారు.ఫ్రీ బస్సు పథకం అన్ని వర్గాల మహిళలకు అందుబాటులో ఉండుట వలన సీనియర్ సిటీజన్లు ఇబ్బందులు ఎదురుకోను చున్నారు.ఉచిత బస్సు పథకం మూలముగా ఆటో కార్మికులు పూర్తిగా రోడ్డుపై పడినారు. కొంత మంది ఆటో కార్మికులు ఇ ఎం ఐ కట్ట లేక ఆత్మ హత్య కు గురి అగుచున్నారు. ఈ పథకం మూలముగా రాష్ట్రము లో ఎక్కడో ఒక దగ్గర రోజు సీట్స్ దొరకక మహిళలు సిగ పట్లు పట్టుకొను చున్నారు. పురుషులతో వాగవాదానికి దిగుచున్నారు.అన్నారు.

# ట్రస్ట్ ఆధ్వర్యంలో పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం

## గిరిజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ నాయక్

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండలంలోని పేదింటి వివాహాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 42000 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీర అందించడం జరిగింది. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కానుగుల అలివేలు-నాగయ్య దంపతుల కూతురు విజయలక్ష్మి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 21000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ నాయక్ అందించారు. గానుగమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కాను గుబాయి తండాకు చెందిన నేనావత రాజు అనిత కుమార్తె ఝాన్సీ వివాహానికి 21000 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్న కింద పట్టుచీరను అందించారు. అలాగే ఝాన్సీ వివాహానికి స్థానిక నాయకులు డైరెక్టర్ సేవ్యా నాయక్. 25,000 మాజీ ఉప సర్పంచ్ నేనావత్ శారద పాండు ఆర్థిక సాయం అందించగా,వారితో పాటు మాజీ వార్డు సభ్యులు నెనావత్ లక్ష్మణ్ నిరుపేద కుటుంబ అమ్మాయి పెళ్ళికి ఆర్థిక సాయం అందించారు. వారికి తోడుగా , బీఆర్ఎస్ నాయకులు శ్రీను , వార్డు మెంబర్ భీమన్ శంకర్ నాయక్ , ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు లాయక్ అలీ మహేష్ హెచ్ ఆర్ దాసు కిషన్ శ్రీకాంత్ వెంకటేష్ శ్రీశైలం కృష్ణ రతన్ సక్రు వినోద్ రవి నరేష్ నాగేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో కలకలం

## – ఏసీబీకి పట్టుబడ్డ ల్యాండ్ సర్వేయర్



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని రెవెన్యూ కార్యాలయంలో ఏసీబీ దాడులతో కలకలం రేగింది. భూమి సర్వే రిపోర్ట్ కోసం డబ్బులు డిమాండ్ చేసిన ల్యాండ్ సర్వేయర్ రెడ్ హ్యాండెడ్ గా గురువారం రాత్రి ఏసీబీకి చిక్కాడు. ఏసీబీ డిఎస్పి వివి రమణమూర్తి కథనం ప్రకారం మంథని మండలం రెవెన్యూ సర్వేర్ గా పని చేస్తున్న జాటోతు గణేష్ మంథని రెవెన్యూ గ్రామ శివారులోని రెడ్డి చెరువు వద్ద సర్వేనెంబర్ 814 /డి /1, 815/సి సర్వే నెంబర్ల ఒక ఎకరం భూమిని కొలిచేందుకు రైతు సువర్ణ క్రాంతి దగ్గర రూ.17వేల డిమాండ్ చేశారు. ఈనెల 5న తొమ్మిది వేల రూపాయలు తీసుకున్నాడు. మళ్లీ డబ్బులు డిమాండ్ చేయడంతో రైతు ఏసీబీ ని ఆశ్రయించాడు. మరో మూడు వేలు రెండవ వాయిదాగా గురువారం ఇస్తానని ఫోన్ చేయగా సర్వేయర్ ఆఫీసుకు కాకుండా బస్టాండ్ కు రమ్మని బాధితునికి చెప్పాడు

# మాజీ మంత్రి హరీష్ రావు కలిసిన చల్లా మధు సుదన్ రెడ్డి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హైదరాబాద్ లో మాజీ మంత్రి హరీష్ రావును వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన వెల్దండ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా మధు సుధన్ రెడ్డి,అనంతరం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# చత్రపతి శివాజీ శోభాయాత్ర అడ్డుకోవడం తగదు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** ఫిబ్రవరి 19న చత్రపతి శివాజీ జయంతి వేడుకలను దేశమంతా పండుగలా జరుపుకునే రోజు అలాంటిది మహమ్మదాబాద్ మండల కేంద్రంలో కూడా ప్రతి ఏటా శివాజీ జయంతిని ఘనంగా నిర్వహిస్తుంటారు. అయితే కొందరు రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో శివాజీ శోభాయాత్రను అడ్డుకొని దారి మళ్లించి వివాదాస్పదానికి తెర లేపారు అన్ని మతాలకు సంబంధించిన పండుగలను శాంతియుతంగా జరుపుకుంటూ సోదర భావంతో మెలిగే మహమ్మదాబాద్ ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ఇలాంటి కుట్రలు జరుగుతున్నాయి. మండల కేంద్రంలో బుధవారం శివాజీ శోభాయాత్రను ప్రధాన రహదారి గుండా కాకుండా మజీద్ ఉన్నదన్న నెపంతో కొంతమంది రాజకీయ నాయకులు పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చి శోభాయాత్రను దారి మళ్లించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా జరిగే సాంప్రదాయ పండుగలను మతాల పేరుతో చిచ్చుపెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఇది రాజకీయ కుట్టే ..గత ఎన్ని ప్రభుత్వాలు మారిన కూడా అన్ని మతాల పండుగలను సంప్రదాయ బద్దంగా మండల కేంద్రంలో శాంతియుతంగా జరుగుతుంది కొత్త ప్రభుత్వంలో అధికార బలం చూసుకొని హిందూ పండుగలను జరుపుకోకుండా కుట్రలు చేస్తున్నారు గతంలో లేని అభ్యంతరాలు ఇప్పుడు తీసుకువచ్చి భేదాలు సృష్టిస్తున్నారు. కురువకృష్ణ స్థానికుడు

# బాధితునికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామనికి చెందిన అయిల్ రవీందర్ గౌడ్ అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకోవడం జరిగింది. బాధితుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి సహకారంతో హాస్పిటల్ బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. మంజూరు అయిన సిఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి బాధితుడికి 26,500 చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఈ సందర్భంగా బాధితుడు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకట్ రెడ్డి, అంజయ్య గుప్తా, మాజీ ఎంపీటీసీ అంబాజీ, మాజీ ఉపసర్పంచ్లు నర్సింలు, ఎం.ఏ.అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, కాంగ్రెస్ నాయకులు పి అశోక్ బాబు, డి యాదయ్య, టీ నరసింహ, లింగం యాదవ్, చింతకాయల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆర్డివో కు ఫిర్యాదు




**అగ్నిధార న్యూస్ మంథని :** తన భూమి పట్టా చేస్తానని 10,000 లంచం తీసుకొని పనిచేయకుండా తిప్పించుకుంటున్నాడని ముత్తారం ఆర్ఐ శ్రీధర్ పై చర్యలు తీసుకోవాలని మంథని ఆర్డీవోకు తీర్థాల కొమురెల్లి గురువారం ఫిర్యాదు చేశారు. తనకు 9 గంటల వ్యవసాయ భూమి పట్టా చేపిస్తానని పదివేల రూపాయలు లంచం తీసుకొని ఇబ్బందుల గురి చేస్తున్నాడని పట్టా ఎందుకు కావడం లేదని రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ను అడుగుతే మీరు ఇచ్చిన డబ్బులు పాత తాసిల్దార్ కు ఇచ్చానని తన వద్ద ఆ డబ్బులు లేవని పేర్కొన్నట్లు రైతు తీర్థాల కొమురెల్లి ఆర్డీవోకు సాక్షాలతో సహా ఫిర్యాదు చేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన వినతిపత్రంల పేర్కొంటూ తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మార్చాల గ్రామ క్రీడాకారులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో మౌనిక, సంజీవ అనే విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది అని, ఈనెల 23 న వికారాబాద్ లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనడం జరుగుతుందని ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, పి ఈ టి యాదయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో పాల్గొనడం గొప్ప అదృష్టమని, పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చిన క్రీడాకారులను అభినందించారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో కొయ్యడ రాజయ్య యాదవ్, బాద్రపు శంకరయ్య, కొండి సాయిలు, బాద్రపు రాజమ్మ లు ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించిన పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ .....

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం విజయవంతం చేయండి..



పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్

**మందమర్రి మండలం ఫిబ్రవరి 20, (అగ్ని ధార న్యూస్) :** చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆధ్వర్యంలో..మందమర్రి పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.

కరీంనగర్- అదిలాబాద్- నిజామాబాద్- మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశమును, తేదీ: 21, ఫిబ్రవరి శుక్రవారం రోజున, సాయంత్రం 5 గం.లకు చెన్నూరు లోని ఎమ్ ఎన్ ఆర్ గార్డెన్సలో..చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో.. పట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నికల సమావేశం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. మంత్రులు,ఎంపీ ఎం.ఎల్.సి అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విచ్చేస్తున్నారు.కావున మందమర్రి పట్టణ పట్టభద్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు,బూత్ ఇంఛార్జ్ లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ తెలియజేశారు.అలాగే బూత్ ఇన్చార్జులు ఈ కార్యక్రమానికి పట్టభద్రులను తీసుకురావాలని, పిలుపునిచ్చారు.

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా పకడ్బందీ సేవలు



.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పౌష్టికాహార సరుకులు రెగ్యులర్ గా సరఫరా చేయాలి.

ప్రీ స్కూల్ లో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి.

రామగుండం పరిధిలోని అంగన్వాడి కేంద్రాల పని తీరు పై అధికారులతో సమీక్ష.

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** మహిళలు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పకడ్బందీ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో రామగుండం పరిధిలోని అంగన్వాడి కేంద్రాల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి సూపర్వైజర్ తన పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ అవసరమైన పౌష్టికాహారం సెంటర్ కు అందుతుందా, గర్భిణీ మహిళలకు, బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ సక్రమంగా జరుగుతుందా వివరాలు తెలుసుకోవాలని, అంగన్వాడి కేంద్రాలకు పౌష్టికాహార సరుకులను రెగ్యులర్ గా పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. న్యూట్రిషన్ కు సంబంధించి వాస్తవిక పరిస్థితులు నమోదు చేయాలని, ఎంత ఎక్కువ మంది గుర్తిస్తే అంత మంచిదని , పోషక లోపంతో బాధపడే పిల్లలకు బాల అమృత్ ప్లేస్ లో అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతినెల పిల్లల బరువు చెక్ చేయాలని, తక్కువ బరువు ఉన్న పిల్లలకు అవసరమైన పోషకాలు అందించాలని కలెక్టర్ సూచించారు. మానసిక వైకల్యం గల పిల్లలను ముందుగానే గుర్తించి వారిని మనో చైతన్య పాఠశాలలో జాయిన్ చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో క్రోనిక్ వ్యాధులు గుర్తించిన 14 మందికి జిల్లా వైద్యా శాఖ ద్వారా అవసరమైన పరీక్షలు నిర్వహించి చికిత్స అందేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ , సిడిపిఓ అలేఖ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత'పై అవగాహన పెంచాలి

ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేయాలి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** జాతీయ ఆహారభ ద్రత చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని అధికారులను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మహబూబ్ నగర్ కలెక్టరేట్లో గురువారం కలెక్టర్ విజయంద్ర బోయి అధ్యక్షతన జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు.ఆకలి చావుల నుంచి ప్రజలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2013లో ఆహార భద్రత చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తుచేశారు.వివిధ సంక్షేమశాఖల ద్వారా పేద ప్రజలకు ఆరోగ్య సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు చట్టం ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ విద్య,వైద్యం,వ్యవసాయం వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని తెలిపారు.ఇందులో భాగంగా తెల్లరేషన్ కార్డుదారులకు ఉచితంగా నిత్యావసర సరుకులు అందిస్తున్నదని,ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుడికీ నెలనెలా బియ్యం సక్రమంగా అందించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టి కాహారం పంపిణీ,ప్రభుత్వ విద్యా సంస్థల్లో మధ్యాహ్న భోజనపథకం,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా సంక్షేమ హాస్టల్లో ఉచిత వసతి,భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు.ప్రజల ఆరోగ్య స్థితిగతులపై సర్వే చేసి,పౌష్టికాహారంతో పాటు వైద్యం అందించే ఏర్పాట్లు చేయాలని వైద్య ఆరోగ్యశాఖకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేసేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులపై ఉందని సూచించారు.మండల,గ్రామీణస్థాయిలో ఫుడ్ సెక్యూరిటీ ఎన్ఫోర్స్మెంట్ టీంలను ఏర్పాటుచేసుకొని,ఆహార భద్రత చట్టంపై ప్రజలకు మరింత అవగాహన పెంచాలన్నారు.జిల్లాలోని మాచారం నుండి క్షేత్రస్థాయిలో రాష్ట్రా ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు మరియు అధికారులతో కలిసి ప్రభుత్వ చౌకదరా దుకాణంలో ప్రజలకు అందిస్తున్న నిత్య అవసర సరుకులతో పాటు నాణ్యతను తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం-2 ని పరిశీలించి ఆహార నాణ్యత తనిఖీ చేయడం జరిగింది. బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు అందుతున పోషకాహారాన్ని సక్రమంగా అందిస్తున్నారో లేదో పరిశీలించారు.భూత్పూర్ మండల తాటికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యన భోజనాని అందిస్తున్న తిరుని మరియు వంట గదిని పరిశీలించి, అలాగే విద్యార్థులతో సమస్యలపై చర్చించడం జరిగింది. రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలకు ప్రత్యేకమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు.జిల్లాలోని అంగన్వాడీ తదితరవసతి గృహలలో సరఫరా చేసే కాంట్రాక్టర్ల పై తాగుచర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ని ఆదేశించడం జరిగింది.అదేవిధంగా వసతి గృహలలో సరఫరా చేసేవంటి కూరగాయలో నాణ్యమైన కూరగాయలు సరఫరా చేయడంలేదని కాంట్రాక్టర్ పై ఆగ్రహం వెక్తం చేసారు.రేషన్ షాపులలో సరఫరా చేసేటటువంటి పంచదార గత 6సంవత్సరాల నుండి ఎ కార్డు వారికీ అందించడం లేదని కమిషన్ దృష్టికి రావడం జరిగింది.ఈ విషయాన్ని కమిషన్ జిల్లా సమీక్షా సమావేశంలో తెలియజేసారు, తప్పకుండా వారికి బియ్యం తోపాటు కె జిపంచదార,మార్చి నేల నుండి ఇవ్వవలసిందిగా ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని ఎర్ర చెరువు



**అగ్నిధారన్యూస్ మందమర్రి ఫిబ్రవరి 20 :** మందమర్రి మండలంఅదిల్ పెట్ గ్రామ పంచాయితి పరిధిలోని,ఎర్రచెరువు అభివృద్ధి కోసం ప్రభుత్వం అదనంగా కొనుగోలు చేసిన భూమి హద్దులు గుర్తించి, ట్రెంచ్ ఏర్పాటు చేసి,చెరువు ఆయకట్టు రైతులకు నీరు అందేలా చెయ్యాలని, బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజక వర్గ అధ్యక్షులు మల్లుల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాల జిల్లా, మందమర్రి లోని ఇరిగేషన్ ఆఫీస్ లో డివిజనల్ ఇంజనీర్ శారదకి, వినతి పత్రం అందజేశారు. అనంతరం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..గత పది సంవత్సరాల క్రితం చెరువు అభివృద్ధి కోసంప్రభుత్వం కొనుగోలు చేసిన వ్యవసాయ భూములు, సంబంధిత శాఖా స్వాధీనం చేసుకోకపోవడంతో రైతులఆధీనంలోనే ఉన్నట్లు సమాచారం.వెంటనే అచెరువు అభివృద్ధి కోసం కొనుగోలు చేసిన భూములను రికార్డుల నుండి తొలగించి, సంబంధిత శాఖాస్వాధీనం చేసుకోవాలి.కొనుగోలు చేసిన భూములకు హద్దులు గుర్తించి ట్రెంచ్ ఏర్పాటు చేయాలి.

చెరువు పూడిక తీసి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే విధంగా..చర్యలు తీసుక ోవాలని బహుజన్ సమాజ్ పార్టీ విజ్ఞప్తి చేస్తుంది.లేని ఎడల బహుజన్ సమాజ్ పార్టీ రైతులకు న్యాయం జరిగేంత వరకు ఆందోళన కార్యక్రమాలుచేస్తామ న్నారు.బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్. ఈ కార్యక్ర మంలో బీఎస్ పి నాయకులు,సింగతి, రంగనాథ్,తదితరులు పాల్గొన్నారు.

# భద్రతపై ఒక్కరోజు అవగాహన



**మందమర్రి మండలం ఫిబ్రవరి 20,(అగ్ని ధార న్యూస్) :** మందమర్రి ఏరియా సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ , ప్రాజెక్ట్స్ కె. వెంకటేశ్వర్లు, జి.ఎం.జి. దేవేందర్ అధ్యక్షతన బెల్లంపల్లి రీజియన్ లో ని, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు పని ప్రదేశాలలో సేఫ్టీ యొక్క ఆవశ్యకత, అమలు పరచటం,అనే అంశంపై కార్పొరేట్ అంతర్గత భద్రతా విభాగం ఆధ్వర్యంలో.. సింగరేణి మందమర్రి ఏరియాలోని, ఎల్లందు క్లబ్ లో గురు వారం సింగరేణి బెల్లంపల్లి రీజియన్, (మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి) ఏరియా ల జి.ఎం లకు, ఏరియా సేఫ్టీ అధికారులకు, గుర్తింపు,సంఘం నాయకులకు, బెల్లంపల్లి రీజియన్ లోని అన్ని గనుల, డిపార్ట్ మెంట్ల ఫిట్ సెక్రటరీలకు,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు,ఒక్క రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ప్రమాదాలలో మరణించిన ఉద్యోగులకు రెండు నిమిషాలు ముందుగా మౌనం పాటించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదులు బి శ్వనాథ్ బెహరా డి.ఎం.ఎస్ (ఎలక్ట్రికల్ )ఎస్ సి జెడ్, మాట్లాడుతూ... పని ప్రదేశాలలో సేఫ్టీ మెనేజ్మెంట్ ప్లాన్ ల ను అనుసరించి,గనుల, డిపార్ట్ మెంట్ల వారీగా భద్రతా సూత్రాలను పాటిస్తూ పని చేయాలని,బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లో మన సేఫ్టీ మన బాధ్యత అని మనతోపాటు, మనతోటి కార్మికులకు కూడా రక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో సింగరేణి వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ఇక్కడ సేఫ్టీ మెనేజ్ మెంట్ ప్లాన్ ఆవశ్యకత,దాన్ని అమలు పరచటం గురించి ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించామని తెలిపారు.

డైరెక్టర్ పి.పి కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ...డి.ఎం ఎస్ విశ్వనాథ్ బెహరా చెప్పిన విధంగా పని ప్రదేశాలలో రక్షణను పాటిస్తూ, సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను చేరుకోవడానికి వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ అధికారులు, ఉద్యోగులకు రక్షణపై అవగాహన కల్పిస్తూ అందరూ అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో.. జి.ఎం సేఫ్టీ బిపిఏ రీజియన్ రఘు కుమార్, జి.ఎం శ్రీరాంపూర్ ఎం శ్రీనివాస్, జి.ఎం బెల్లంపల్లి ఎం నరేందర్, వి.సీతారామయ్య ఎస్ సి డబ్ల్యూ (ఏఐటీయూసీ) ప్రెసిడెంట్, కే ప్రేమ్ కుమార్ డిడిఎంఎస్ (మైనింగ్,) ఎస్ సి జెడ్, హైదరాబాద్, దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 13 మందికి సామాజిక సేవ శిక్ష



**మందమర్రి మండలం ఫిబ్రవరి 20,(అగ్ని ధార న్యూస్) :** మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి ఫస్ట్ అడిషనల్ జే ఎఫ్ సి ఎం న్యాయస్థానం రెండు రోజులపాటు, మంచిర్యాలలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..శుభ్రం చేయాల్సిందిగా సామాజిక సేవ శిక్ష విధించారు.ఈ మధ్యకాలంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న మందమర్రి పోలీసులకు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 13 మంది పట్టుబడ్డారు.వీరిని కోర్టులో హాజరుపరుచగా, విచారించిన కోర్టు 13 మందికి రెండు రోజులపాటు, పాఠశాలను శుభ్రం చేయాల్సిందిగా.. సామాజిక సేవ శిక్ష విధించారని మందమర్రి ఎస్.ఐ రాజశేఖర్ తెలిపారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు



ఇసుక అక్రమ రవాణా సమర్థవంతంగా అరికట్టాలి.

రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్.

**అగ్నిధారన్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా ను నియంత్రించేందుకు సమర్థవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మంథని ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఖమ్మంపల్లి, జిల్లాల పల్లి లోని ఇసుక తరలించే ఇసుక క్వారీ లను ఆకస్మికంగా సందర్శించారు. క్వారీ సందర్శించి ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికరులను ను అడిగి తెలుసుకున్నారు. వాహనాల వే బిల్స్ మరియు లోడ్ పరిమితి నీ పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో వుంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సీపీ అధికారులకు సూచించారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని. నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డా. చేతన , స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర, గోదావరిఖని ఎసిపి రమేష్, మంథని సిఐ రాజు, ముత్తారం ఎస్ ఐ నరేష్ పాల్గొన్నారు.

# గోదావరి నదిలో నీటి నిలువలు ఉంచాలి






**శివరాత్రి రోజు పవిత్ర స్నానాలు ఎలా చేస్తారు..**

**భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా చూడాలి.**

**భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ డిమాండ్.**

పరమ పవిత్రమైన పరమశివుడి మహాశివరాత్రి

ఈ నెల 26వ తేదీన ఉన్నప్పటికీ గోదావరి నదిలో నీటి నిల్వలు ఉంచకపోవడంపై భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం నియోజకవర్గంలో దాదాపుగా 3 లక్షల జనాభా నిర్వహిస్తున్న ఈ ప్రాంతంలో ప్రధాన పరిశ్రమలు అయినటువంటి సింగరేణి, ఎన్టీపీసీ, జెన్కో లాంటి ప్రధాన పరిశ్రమలతో పాటు తలాపనే గోదావరి నది ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు తాగునీటి నీటి ఎద్దడి చాలా దుర్భర పరిస్థితిలో ఉంది అన్నారు.రాబోయే వేసవి కాలనీ దృష్టిలో పెట్టుకొని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఇప్పటికీ ఏ విధమైన చర్యలు చేపట్టనందున, భారతీయ జనతా పార్టీ పక్షాన నిరసన గురువారం నిరసన తెలిపారు. ఇప్పటికీ స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మఖాన్ సింగ్, ఇన్చార్జి కమిషనర్ అరుణశ్రీ లు హిందూ భక్తులు స్నానం చేసే విధంగా కనీసం నీటినిలను ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి నుండి వస్తున్నటువంటి నీటిని గేట్లు తెరిచి గోదావరి నదిలోకి ఏ విధంగా చూడాలన్నారు. భక్తులందరూ పవిత్ర గోదావరి స్నానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు జనగామ సాగర్, భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్ యువమోర్చా అధ్యక్షులు పెద్దపల్లి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# లక్షలాది నిరుద్యోగులకు ఉద్యోగ అర్హత కల్పించిన ఘనత నరేందర్ రెడ్డిదే

**నరేందర్ రెడ్డి గెలుపుకోసం శాయశక్తుల కృషి చేయాలి**

**కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి**




**జగిత్యాల :** ఉత్తర తెలంగాణాలో లక్షలాది మంది నిరుద్యోగుల కు ఉద్యోగ అర్హత కల్పించిన ఘనత అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి దేనని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. పట్టభద్రులు అంటే మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతకు ప్రాతినిధ్యం వహించేది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక అంటూ ఆయన పేర్కొన్నారు. గురువారం జగిత్యాలలో కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులు తదితరులు లతో జీవన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలు, శాసనమండలి ఎన్నికల కౌంటింగ్, ఫలితాలు వేరువేరుగా ఉంటుందనీ,ఎవరికైతే 50 శాతం ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు వస్తాయో వారే గెలిచినట్టు ప్రకటిస్తారని తెలిపారు. దేశ చరిత్రలో శాసనమండలి ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు లెక్కింపుతో గెలిచిన వ్యక్తి నేను మాత్రమేనని జీవన్ రెడ్డి చెప్పారు. పాపులారిటీ నరేందర్ రెడ్డితో సాధ్యమవుతుంది అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారన్నారు. మెరుగైన, నాణ్యమైన విద్యా బోధన కోసం నరేందర్ రెడ్డి ఫీజు ల దగ్గర కచ్చితంగా ఉంటాడనీ చెబుతూ గతంలో విద్య కోసం గుంటూరు, నెల్లూరు వైపు వెళ్లే వారనీ,బిఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ సైతం గుంటూరు వెళ్లి చదివారని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.అలాంటి సమయంలో నరేందర్ రెడ్డి శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలకు దీటుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను తీసుకొచ్చి విద్యార్థులకు మెరుగైన నాన్యమైన విద్యను అందిస్తున్నాడని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న మొత్తం ఓటర్లలో 2/3 వంతు ఓట్లు నరేందర్ రెడ్డికి తప్పకుండా వస్థాయని ఆశభావం వ్యక్తం చేశారు. మన ప్రత్యర్థి బిజెపి పార్టీకి కొన్ని సైదాంతిక సిద్ధాంతాలు, మతతత్వ విధానాలు ఉండవచ్చు కానీ అభ్యర్థికి ఎటువంటి సిద్ధాంతాలు లేవనీ జీవన్ రెడ్డి ఆరోపించారు.బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థి ఓ వ్యాపారవేత్త, ఒక రియల్ ఎస్టేట్ చేస్తాడని, విద్యావంతుడు కాదనీ విద్యావంతులను తీర్చిదిద్దల దని బీజేపీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ లౌకిక వాదానికి, సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే సెక్యులర్ పార్టీ అనీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు.మన పార్టీ అభ్యర్థికి బిజెపి పార్టీ అభ్యర్థికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. మనమందరం కలిసికట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఎమ్మెల్సీగా గెలుపు కోసం శాయశక్తుల కృషి చేయాలనీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు విజయలక్ష్మి, దేశాయ్,కొత్త మోహన్, మన్సూర్ అలీ,జగదీశ్వర్, జున్ను రాజేందర్, రెపల్లె హరికృష్ణ ముఖేష్ ఖన్నా,పుప్పాల అశోక్, బీరం రాజేష్, పరీక్షిత్ రెడ్డి, స్వామిరెడ్డి, గాజుల రాజేందర్, రఘువిర్ గౌడ్, పిప్పరి అనిత, చిట్ల లత,నేహాల్ రజిత,జయశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే కరువు, కన్నీళ్లు

**కేసీఆర్ పాలన రైతులకు స్వర్ణయుగం.**

**రాష్ట్రంలో యూరియా కొరత దురదృష్టకరం.**

**జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత**



**జగిత్యాల :** కాంగ్రెస్ పాలన అంటేనే కరువు, కన్నీళ్ళకి కేరాఫ్ అని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత- సురేష్ అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడుతూ దేశానికి వెన్నుముక గా రైతును భావించే ఈ దేశంలో ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వ పాలనలో రైతు దుస్థితి అత్యంత దుర్భరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు అవసరమైన ఎరువులు,నీరు లేక రైతులు అరిగోస పడుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం విచారకరం అన్నారు. కేసీఆర్ పాలనలో సకాలంలో ఎరువులు, విత్తనాలు, నీళ్ళు, కరెంట్ అంద జేశారని గుర్తు చేశారు. జగిత్యాల సభలో ఎన్నికల సమయంలో కేసీఆర్ మాట్లాడిన పరిస్థితిలే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గొచరిస్తున్నాయని కాంగ్రెస్ కు ఓటేస్తే గోస పడుతారని, రైతులకు రుణమాఫీ, రైతు బంధు రాదని పేర్కొన్నరన్నారు. ఉమ్మడి సారంగాపూర్ మండలంలో ఇటీవల ఎండిన పంటలను చూశామని, టేలెండ్ గ్రామాలకు నీరందించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి, మోరపల్లి లో తూములు మారమ్మత్తు చేయక నీరండే పరిస్థితి లేకపోవడంతో నీళ్లు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సహకార సంఘాల పాలకవర్గలు రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని యూరియా ఇండెంట్ కోసం డబ్బులు కట్టిన యూరియా సరఫరా చేయడం లేదన్నారు. బఫర్ స్థాక్ నిల్వలు కూడా లేక పోవడం, ఆలోచన చేయకపోవడం సరికాదన్నారు. అధికారులకు పంటల సాగు వివరాలు అందుబాటులో లేకపోవడం వల్లనే యూరియా నిల్వల పై అవగాహనా,అంచనా లేకుండా పోయిందన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సమీక్ష జరిపి యూరియాను అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. కేసీఆర్ పై ఉన్న కోపాన్ని రైతులపై చూపించవద్దని వసంత విజ్ఞప్తి చేశారు. రైతు బంధావుడు రేవంత్ రెడ్డి అని చెప్పి పార్టీ మారిన ఎమ్మెల్యే, రైతులు పడుతున్న ఇబ్బందులపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. తక్షణమే రైతులకు అవసరం అయిన ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు, పంటలు కాపాడుకునేందుకు అవసరం అయిన నీళ్లను విడుదల చేసి పంటలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, సందీప్ రావు జగిత్యాల బిఆరెస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద రావు, నాయకులు కమలాకర్ రావు ,కల్లూరి హరీష్,గంగారెడ్డి,ఆది రెడ్డి, తదితరులున్నారు.

# ఎంపీడీవోల సంఘం ఏకగ్రీవ ఎన్నిక

**ఎన్నికల అధికారిగా జడ్పీ సీఈవో కె నరేందర్ వ్యవహరించారు.**

**జిల్లా అధ్యక్షులుగా ఎన్ దివ్య దర్శన్ రావు సుల్తానాబాద్.**

**ప్రధాన కార్యదర్శిగా కే శ్రీనివాస్ పెద్దపల్లి.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. గురువారం జిల్లా పరిషత్ కార్యాలయం పెద్దపల్లిలో ఎన్నికలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యాల నిర్వహణ అధికారి కె నరేందర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్ దివ్య దర్శన్ రావు ఎంపీడీవో సుల్తానాబాద్, ప్రధాన కార్యదర్శిగా కే శ్రీనివాస్ ఎంపీడీవో పెద్దపల్లి,కోశాధికారిగా ఎం సురేష్ ఎంపీడీవో ముత్తారం,ఉపాధ్యక్షులుగా బి శైలజ ఎంపీడీవో రామగిరి, ప్రచార కార్యదర్శిగా జి తిరుపతి ఎంపీడీవో ఓదెల,అసోసియేట్ సెక్రటరీగా రామ్మోహనాచారి ఎంపీడీవో పాలకుర్తి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వై భాస్కరరావు ఎంపీడీవో ఎలిగేడు, ఐ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో ధర్మారం, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ నరేందర్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు దివ్య దర్శన్ రావు మాట్లాడుతూ.. నాకు ఎంతో నమ్మకంతో అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పజెప్పిన కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. ఎంపీడీవోలు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల సహాయ సహకారాలతో పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

**టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**జగిత్యాల** తెలంగాణ పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ను టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసి పెండింగ్ బిల్లులు మంజూరు లో తీవ్రమైన ఆలస్యం జరగడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే 2024 మార్చి నుంచి రిటైర్ అయిన వారికి జీ.పి.ఎఫ్,గ్రాట్యుటీ,కమ్యూటేషన్,లీవ్ సాలరీ తదితర ప్రయోజనాల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు..గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తమ అసోసియేషన్ సభ్యులుగా ఉండి మరణించిన వారి కుటుంబ సభ్యులకు హరి ఆశోక్ కుమార్ ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుధవారం హైదరాబాద్ లో ఆర్థిక శాఖ కార్యదర్శిని కలువగా స్పందిస్తూ దశలవారీగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నింటిని మంజూరు చేస్తామని ,ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక , తప్పకుండా అంశాల వారీగా బిల్లులను చెల్లిస్తామని టీపెన్షనర్ల రాష్ట్ర నాయకులకు ఆర్థిక శాఖ కార్యదర్శి హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,, కే.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మొహన్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, జిల్లా,డివిజన్,మండలాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అందోళనకరంగా ఎమ్మెల్యే మాగంటి ఆరోగ్యం

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి విషమం వుంది. అయన ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి అందోళనకరంగా వుందని సమాచారం. అయన కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో బాధపడుతున్నారు. గత నాలుగు రోజుల క్రితం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఏఐజీలో చేరారు.

## మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

**నల్గొండ :** మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆట కట్టించారు నల్లగొండ జిల్లా పోలీసులు. ఇటీవల హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి వెంట ఓ దాబా ముందు ఆగిన ట్రావెల్స్ బస్సులోని ప్రయాణికుడి బ్యాగ్ నుంచి 25 లక్షల దొంగతనం జరిగింది. ఈ కేసును సీరియస్గా తీసుకున్న పోలీసులు, హోటల్ లోని సిసి కెమెరాలను పరిశీలించగా.. ఓ కారులో వచ్చిన నలుగురు దుండగులు.. ట్రావెల్స్ బస్సులోకి వెళ్లి.. రెండు నిమిషాల్లోనే బ్యాగు తో తిరిగి కారులో ఎక్కి పరారైన దృశ్యాలు కనిపించాయి. ఇది అంతర్:రాష్ట్ర దొంగల ముఠా పని అని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్.. నాలుగు పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఆఖరికి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మన్వార్ తాలూకా, రాళ్ళ మండల్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. ప్రధాన నిందితుడు మహమ్మద్ అష్రఫ్ ఖాన్ ను అరెస్టు చేసి.. 25 లక్షల రూపాయల నగదు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. మిగతా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు.

## బిఆర్ఎస్ తీరు, కేటీఆర్ వైఖరిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫైర్.

**రాజన్న సిరిసిల్ల :** ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్, కేటీఆర్ లపై మండిపడ్డారు. బిఆర్ఎస్ బరితెగించి వ్యవహరిస్తుంది. అధికారుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ క్షమాపణ చెప్పాలి. సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మీద అనేక ఆరోపణ చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని 1000 ఎకరాల భూముల ఆక్రమణకు గురయ్యింది. వాటిని స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో వ్యక్తిగత జీవితంలో తొంగి చూస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ లో మీరు వ్యక్తిగతంగా సినిమా తొంగి చూడలేదా? కలెక్టర్ పై ఎలాంటి కేసు లేదని నేను ఇవాళ మీడియాలో చూశాను. కలెక్టర్ పై కేసులు లేనప్పుడు వ్యక్తి గతంగా అవమాన పరిచినదుకు క్షమాపణ చెప్పాలి. ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా టీ పాయింట్ ఫ్లెక్స్ లో కేటీఆర్ ఉంటే తొలగించినందుకు కలెక్టర్ పై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. పదేళ్ల అవినీతి అక్రమ పాలనలో అనేకమంది కార్యకర్తలపై కేసులు నమోదు చేసిన భయపడలేదు. ఐఏఎస్, ఐపీఎస్ ఆధికారులకు మా ప్రభుత్వం అండగా ఉంటుంది. డబుల్ బెడ్రూం లో జరిగిన అవినీతిని బయట తీస్తున్నందుకు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ అసత్య ప్రచారాలు మానుకోవాలని అన్నారు.

## ఒకరితో ప్రేమ.. మరొకరితో పెళ్లి

**పోలీస్ కానిస్టేబుల్ భాగోతం**

**ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి మౌన పోరాటం**

**సూర్యాపేట :** మూడేళ్లుగా.. తనను ప్రేమించనని తాను లేకుంటే జీవించలేనని మాయమాటలు చెప్పాడు. ప్రేమ ముగ్గులోకి దించి చివరకు కాదు పొమ్మన్నాడు.. మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు ఓ పోలీస్ కానిస్టేబుల్. ఇది తెలిసిన ప్రేమించిన యువతి.. ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరానికి దిగింది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురంలో చోటుచేసుకుంది. లక్ష్మాపురం గ్రామానికి చెందిన మల్లెపాక నాగరాజు . హైదరాబాద్ అంబర్ పేట లో పోలీస్ కానిస్టేబుల్ గా పని చేస్తున్నాడు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సుంకరి తిరుమలను నువ్వు లేకుంటే బ్రతకలేని చెప్పి.. ప్రేమలోకి దించినట్లు బాధితురాలు అంటుంది. మనం ఇద్దరం పెళ్లి చేసుకుందామని యువతి అనడంతో.. పెళ్లికి ఇప్పుడెందుకు తొందర.. నేను ఉద్యోగం ఇప్పిస్తా.. కొన్ని డబ్బులు ఖర్చయితాయని చెప్పి.. యువతి దగ్గరి నుంచి డబ్బులు సైతం తీసుకున్నాడట.



## అలా చేస్తే నన్ను విమర్శించే హక్కు మీకుంది


మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఇటీవలే లైలా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పెద్దగా రాణించలేకపోయింది. ఈ మూవీలో విశ్వక్ సేన్ లేడీ గెటప్‌లో అభిమానులను అలరించారు. అయితే ఈ చిత్రం రిలీజ్‌కు ముందే వివాదానికి దారి తీయడంతో కలెక్షన్లపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో బాక్సాఫీస్ వద్ద వసూళ్ల విషయంలో తీవ్రంగా నిరాశపర్చింది. ఈ నేపథ్యంలో హీరో విశ్వక్ సేన్ తాజాగా ఓ లేఖ విడుదల చేశారు. అభిమానులు ఆశించిన స్థాయిలో సినిమాలు చేయలేకపోయానని ట్విటర్ వేదికగా వెల్లడించారు. విశ్వక్ సేన్ తన లేఖలో రాస్తూ..'అందరికీ నమస్కారం.. ఇటీవల నా సినిమాలు అందరూ కోరుకున్న స్థాయికి చేరుకోలేకపోయాయి. నా చివరి సినిమాకు వచ్చిన నిర్మాణాత్మక విమర్శలను పూర్తిగా అంగీకరిస్తున్నాను. నన్ను నమ్మి, నా ప్రయాణానికి మద్దతిచ్చిన నా అభిమానులకు.. నాకు ఆశీర్వాదంగా నిలిచిన వారికి హృదయపూర్వక క్షమాపణలు. నా ప్రాధాన్యం ఎప్పుడూ కొత్తదనం తీసుకురావడమే. కానీ.. ఆ ప్రయత్నంలో మీ అభిప్రాయాలను నేను గౌరవిస్తున్నా. ఇకపై నా ప్రతి సినిమా క్లాస్.. మాస్ ఏదైనా సరే అసభ్యత ఉండదు. నేను ఒక చెడు సినిమా తీస్తే.. నన్ను విమర్శించే హక్కు మీకు ఉంది. ఎందుకంటే, నా ప్రయాణంలో ఎవ్వరూ లేని సమయంలో నన్ను ప్రేమతో ముందుకు నడిపించింది మీరే' అని రాసుకొచ్చారు. 'అంతేకాకుండా నా కెరీర్ ప్రారంభం నుంచి నేను ఎంచుకున్న కథలను మీరు ఎంతగా ప్రేమించారో తెలుసు. ఇకపై కేవలం సినిమా మాత్రమే కాదు.. నా ప్రతి సన్నివేశం కూడా మీ మనసుకు తగిలేలా ఉండాలని నిర్ణయించుకున్నా. అంతే కాకుండా, నా మీద విశ్వాసం ఉంచిన నిర్మాతలు, పంపిణీదారులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. అలాగే నా కథానాయకులు, దర్శకులు, రచయితలు నాకు వెన్నెముకగా నిలిచి.. నన్ను మలిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి నిర్మాణాత్మక విమర్శలకు ధన్యవాదాలు.



## తారక్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. నీల్ మొదలెట్టాడు

ఎన్టీఆర్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. గతేడాది పూజా కార్యక్రమాలతో ఈ సినిమా మొదలైంది. అయితే ఇప్పటిదాకా సెట్స్ మీదకు వెళ్లలేదు. అయితే తాజాగా ఈ సినిమా షూటింగ్ మొదలు కాబోతుందని, ఎన్టీఆర్ లేని సన్నివేశాలు చిత్రీకరిస్తారని, వచ్చే నెల మొదటివారంలో ఎన్టీఆర్ సెట్‌లో అడుగుపెటతారని వార్తలొచ్చాయి. తాజాగా ఈ సినిమా రెగ్యులర్ షూట్ మొదలైనట్లు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.

"భారతీయ సినిమా చరిత్రలో ఒక మార్క్‌ని క్రియేట్ చేసేలా ఈ మట్టి ఎట్టకేలకు తన పాలనను స్వాగతించింది. ఎన్టీఆర్ – నీల్ సినిమా అధికారికంగా మొదలైంది. ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త యాక్షన్, వినోదం సిద్ధమవుతోంది" అని టీమ్ పేర్కొంది. చిత్రీకరణకు సంబంధించిన ఫొటోలు సైతం పంచుకుంది. ఫొటోలో ప్రశాంత్ నీల్ యాక్షన్ సన్నివేశాన్ని డైరెక్ట్ చేస్తూ కనిపించారు. ఎన్టీఆర్ ఇంకా ఈ చిత్రీకరణలో భాగం కాలేదని తెలుస్తోంది. తారక్ హీరోగా నటిస్తున్న 31వ చిత్రమిది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పీరియాడిక్ మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందనుంది. రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా సందడి చేయనుంది. టొవినో థామస్ కీలక పాతలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.



## డాకు మహారాజ్ బ్యూటీకి అన్యాయం? నిజమేంటంటే?

సంక్రాంతి హిట్ బొమ్మ డాకు మహారాజ్ మరికొద్ది గంటల్లో ఓటీటీలోకి రానుంది. నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.150 కోట్లకు పైగా రాబట్టింది. థియేటర్‌లో అదరగొట్టిన ఈ చిత్రం శుక్రవారం (ఫిబ్రవరి 21న) ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కానుంది. అయితే ఇటీవల ఓటీటీ రిలీజ్ డేట్ పోస్టర్‌లో ఊర్వశి రౌతేలాను మిస్ చేయడంతో ఫ్యాన్స్ ఫైరయ్యారు. దీంతో మరో పోస్ట్‌లో ఊర్వశి రౌతేలా సహా డాకు మహారాజ్ మూవీలో నటించిన ప్రధాన పాత్రలు అందరూ ఉండేలా జాగ్రత్త తీసుకున్నారు.

ఊర్వశి రౌతేలా ఈ మూవీలో కేవలం ఐటం సాంగ్‌లో ఆడిపాడటమే కాకుండా ఓ కీలక పాత్రలోనూ నటించింది. ప్రతి ప్రమోషనల్ ఈవెంట్‌కూ హాజరైంది. సినిమా కోసం ఎంతో కష్టపడ్డ ఆమెకు మరోసారి భంగపాటు ఎదురుకానుందట! ఆమె నటించిన సీన్లు ఓటీటీలో కనిపించవంటూ ప్రచారం జరుగుతోంది. ఊర్వశి నటించిన సన్నివేశాలను నెట్‌ఫ్లిక్స్ నిర్దాక్షిణ్యంగా తొలగిస్తోందని రూమర్లు వ్యాపిస్తున్నాయి. ఈ ప్రచారంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సినిమా కోసం ఎంతో కష్టపడిందని, ప్రతి ప్రమోషన్‌కు హాజరైందని, అలాంటి తనకు ఎందుకింత అన్యాయం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. అయితే ఆ ?ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని తెలుస్తోంది. థియేటర్‌లో ఉన్న ఫుటేజ్ మొత్తాన్ని యథాతథంగా ఓటీటీలోనూ విడుదల చేస్తున్నారట. అంటే ఊర్వశితో బాలయ్య నటించిన సన్నివేశాలు, డ్యాన్స్ స్టెప్పులు ఓటీటీలోనూ చూడొచ్చన్నమాట! డాకు మహారాజ్ సినిమా విషయానికి వస్తే.. బాబీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, బాబీ డియోల్ ప్రధాన పాత్రలు పోషించారు. తమన్ సంగీతం అందించాడు.






## తొలి సినిమానే ప్రయోగం.. యంగ్ డైరెక్టర్ సాహసం!

సాధారణంగా తొలి సినిమా అంటే సేఫ్ జోన్‌లో ఉండేందుకు ట్రెండింగ్ సబ్జెక్ట్‌ను ఎంచుకొని పాత పద్ధతినే ఫాలో అవుతారు నూతన దర్శకులు. కానీ కొద్ది మంది మాత్రమే తొలి సినిమాతోనే ప్రయోగం చేస్తారు. ఆ లిస్ట్‌లోకి యంగ్ డైరెక్టర్ గంగ సప్తశిఖర కూడా వస్తాడు. ఆయన దర్శకత్వం వహించిన తొలి సినిమా 'ది డెవిల్స్ చైర్ జబర్దస్త్ ద్వారా జనాల్లోకి వెళ్లిన అదిరే అభి హీరోగా నటిస్తున్నాడు. ఈ హారర్ సినిమా కోసం అప్డేటెడ్ ఏ ఐ టెక్నాలజీ ఉపయోగించాడట డైరెక్టర్. కాన్సెప్ట్‌తో పాటు మేకింగ్ కూడా డిఫరెంట్‌గా ఉండబోతుందట. గతంలో ఆయన తెరకెక్కించిన షార్ట్ ఫిలిమ్స్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు పలు అవార్డులను తెచ్చిపెట్టాయి. లిమిటెడ్ బడ్జెట్‌లో డిఫరెంట్ కాన్సెప్ట్ ఓరియెంటెడ్ ఫిలిమ్స్ తియ్యగల సత్తా ఉన్న దర్శకుడిగా గుర్తింపు పొందాడు. 'ది డెవిల్స్ చైర్'ని కూడా అదే తరహాలో డిఫరెంట్‌గా తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది. హీరోగా నటించిన అభి కూడా దర్శకుడి ప్రతిభపై ప్రశంసలు కురిపించాడు.'ది డెవిల్స్ చైర్ అనే టైటిల్ అన్ని భాషలకు యాప్ట్‌గా ఉంటుంది. మనిషికి ఉండే దురాశ మీదే ఈ చిత్రాన్ని తీశాం. మంచి కాన్సెప్ట్‌తో పాటు మంచి సందేశం ఇచ్చేలా దర్శకుడు గంగ సప్తశిఖర ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాడు. ఈ చిత్రం అందరినీ భయపెట్టేలా ఉంటుంది' అని అన్నారు. 'ది డెవిల్స్ చైర్'చూసిన ప్రతీ ఒక్కరినీ హంట్ చేస్తుంది. డెవిల్ మీ ఇంటికి వస్తుంది. మంచి కంటెంట్‌తో ఈ చిత్రం రాబోతోంది. కావాల్సినంత డ్రామా, వినోదం ఉంటుంది' అని దర్శకుడు గంగ సప్త శిఖర అన్నారు. ఫిబ్రవరి 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంతో పాటు %ఔ/హా% అనిర్వేష్ చిత్రానికి కూడా గంగ సప్తశిఖర దర్శకత్వం వహించారు. జబర్దస్త్ రాంప్రసాద్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.

## రెహమాన్ ప్లస్సా మైనస్సా



దేశవ్యాప్తంగా సంచలనాత్మక వసూళ్లతో దూసుకుపోతున్న చావా విషయంలో కొంత అసంతృప్తి రేగుతున్న అంశాల్లో ఏఆర్ రెహమాన్ సంగీతం ఒకటి. చాలా ముఖ్యమైన ఎపిసోడ్స్ సరైన రీతిలో ఎలివేట్ అయ్యేలా బిజిఎం ఇవ్వలేకపోయారని మ్యూజిక్ లవర్స్ అభిప్రాయపడుతున్నారు. మెచ్చుకుంటున్న వాళ్ళు లేకపోలేదు కానీ ఆయన స్థాయి ఇందులో లేదన్నది ప్రధానంగా వినిపిస్తున్న కామెంట్. హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ ఉన్న సినిమాలకు రెహమాన్ బెస్ట్ ఏదని చెప్పుకోవాల్సి వస్తే ముందుగా గుర్తొచ్చేది జోధా అక్బర్. పాటలు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ దేనికవే సాటి అనేలా దర్శకుడు అశుతోష్ గోవరికర్ విజన్ ని నిలబెట్టాయి. అంతకు ముందు జుబేదా, కొచ్చాడయన్, మంగళ్ సింగ్, పొన్నియిన్ సెల్వన్, మోహెన్జదారో లాంటి చారిత్రాత్మక సినిమాలకు సంగీతం అందించిన రెహమాన్ దేనికీ అవుట్ స్టాండింగ్ ఆల్బమ్ ఇవ్వలేదనేది ఒక వర్గం వాదన. ది లెజెండ్ అఫ్ భగత్ సింగ్ లాంటి ఒకటి రెండు మాత్రమే కొంత వర్కౌట్ అయ్యాయి. అయినా వింటేజ్ రెహమాన్ మనకు వినిపించి సంవత్సరాలు గడిచిపోతున్న టైంలో చావాకు ఇచ్చింది డీసెంట్ వర్కనే చెప్పాలి. కాకపోతే మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా పాటలు లేకపోవడం కొంత నిజమే అయినా మూడు దశాబ్దాల తర్వాత కూడా లెజెండరీ మ్యుజిషియన్ నుంచి ఇంతకన్నా ఆశించడం కరెక్ట్ కాదు. ఇదంతా పక్కనపెడితే ఏఆర్ రెహమాన్ నెక్స్ట్ చేయబోయే సినిమా రామ్ చరణ్ 16. మూడు సాంగ్స్ రికార్డింగ్ కూడా అయిపోయింది. అసలే టాలీవుడ్ స్ట్రెయిట్ సినిమాలకు హిట్ ఇవ్వలేదనే నింద రెహమాన్ మీద ఎప్పటి నుంచో ఉంది. సూపర్ పోలీస్, గ్యాంగ్ మాస్టర్, నాని, నీ మనసు నాకు తెలుసు, కొమరం పులి, సాహసం శ్వాసగా సాగిపో లాంటివన్నీ సోసోగా ఆడాయి. ఏ మాయ చేశావే మాత్రమే హిట్ అయ్యింది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com